నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 10 మే 2023

ఇంటర్ ఫలితాల్లో... మెదక్ లాస్ట్

- బాలికలదే పైచేయి
- సిద్దిపేటలో తగ్గిన ఫలితాలు
- పర్వాలేదనిపించిన సంగారెడ్డి ఫలితాలు
- రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఛాన్స్
- ఈ నెల 18న సప్లిమెంటరీ పరీక్ష ఫీజు గడువు
- జూన్ 4 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంరీ పరీక్షలు
- నేడే టెన్త్ ఫలితాలు విడుదల





ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మెదక్ జిల్లా రాష్ట్రంలోనే చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట జిల్లాలో గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం తగ్గింది. సంగారెడ్డి జిల్లాలో కొద్దిపాటిగా పెరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇంటర్ ఫలితాలు ఆశించిన మేరకు రాలేదనే చెప్పాలి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులతో పాటు వొకేషనల్ విద్యార్థుల ఫలితాలు వెలువడిన విషయం విదితమే. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ నెల 18న సప్లిమెంటరీ పరీక్షా ఫీజు చెల్లించేందుకు గడువు ప్రకటించారు. జూన్ 4 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాల్లో ఉత్తీర్ణత శాతం వేర్వేరుగా ఉంది. ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగాయి. పరీక్షా పత్రాల వ్యాల్యుయేషన్ పూర్తవ్వడంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి మంగళవారం ఫలితాలను విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు రాసిన జనరల్, వొకేషనల్ విద్యార్థుల్లో సగటున ఉత్తీర్ణత శాతం 55 వరకు ఉంది. మెదక్ జిల్లాలో కేవలం 52 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. దీంతో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా చిట్ట చివరి స్థానంలో నిలిచింది. మూడు జిల్లాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు.

మెదక్ రాష్ట్రంలోనే లాస్ట్

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మెదక్ జిల్లా చిట్టచివరి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోనే అత్యంత తక్కుత ఉత్తీర్ణత సాధించిన జిల్లాల్లో మెదక్ లాస్ట్‌గా ఉంది. ఇంటర్మీడియట్ ప్రథమ సంత్సరం జనరల్ విద్యార్థులు 6364 మంది పరీక్షలకు హాజరవ్వగా వీరిలో 2462 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అంటే 38 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్ వొకేషనల్ పరీక్షలకు 635 మంది పరీక్షలు రాయగా 313 మంది అంటే 49 శాతం మందే పాసయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 5320 మంది పరీక్షలు రాశారు. వీరిలో 2785 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 52 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడంతో ప్రథమ, ద్వితీయ రెండు సంవత్సరాల విద్యార్థులు చాలా తక్కువ శాతం ఉత్తీర్ణులు కావడంతో రాష్ట్రంలోనే జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సెకండియర్ వొకేషనల్ 508 మంది పరీక్షలు రాయగా 352 మంది ఉత్తీర్ణులు కావడం వల్ల 69 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

వెనకబడిన సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్, సెకండ్ ఇయర్‌లో జనరల్, వొకేషనల్ కోర్సులు కలిపి బాలురు 10505 మంది పరీక్షలు రాయగా 4722 మంది మాత్రమే ఉత్తీర్ణులైనందున 45 శాతం ఉత్తీర్ణత శాతమే నమోదైంది. బాలికలు 11255 మంది పరీక్షలు రాయగా 7559 మంది పాసైనందున 67 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లా వ్యాప్తంగా జనరల్; వొకేషనల్ కోర్సుల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో బాలురు, బాలికలు కలిపి 20448 పరీక్షలు రాయగా వీరిలో 12281 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సిద్దిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం 60 శాతమే నమోదైంది. గతేడాది ప్రథమ సంవత్సరం జనరల్‌లో 63 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలువగా ఈ ఏడాది మాత్రం 52 శాతమే ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 15వ స్థానానికి పరిమితమైంది. ద్వితీయ సంవత్సరంలో గతేడాదిలో 68 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 6వ స్థానంలో నిలువగా ఈ ఏడాదిలో మాత్రం 65 శాతం ఉత్తీర్ణతతో 11వ స్థానంలో నిలిచింది.

పర్వాలేదనిపించిన సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు పర్వాలేదనిపించాయి. ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సుల్లో బాలురు 7675 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3636 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 47 శాతం ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 9983 మంది పరీక్షలకు హాజరవ్వగా 6580 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 65 శాతం ఉత్తీర్ణులయ్యారు. బాలురు, బాలికలు కలిపి 17658 మంది పరీక్షలు రాయగా 10216 మంది ఉత్తీర్ణులైనందున 57 శాతమే ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది 58 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 12వ స్థానంలో నిలువగా ఈ ఏడాది 57 శాతం ఉత్తీర్ణతతో 17వ స్థానానికి పడిపోయింది. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థుల్లో బాలురు5609 మంది పరీక్షలు రాయగా 3213 మంది పాసయ్యారు. బాలురు 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 8386 మంది పరీక్షలు రాయగా 6058 మంది పాసైనందున బాలికల ఉత్తీర్ణత 72 శాతం ఉంది. బాలురు, బాలికలు కలిపి ద్వితీయ సంవత్సరంలో 13995 మంది పరీక్షలు రాసి 9270 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో మొత్తం ఉత్తీర్ణత 66 శాతమే ఉంది. గతేడాది 64 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 21వ స్థానంలో నిలువగా ఈ సారి మాత్రం 66 శాతంతో రాష్ట్రంలో 15వ స్థానంలో నిలిచింది. గతేడాది కంటే ఫలితాలు మెరగయ్యాయి.



18న ఫీజు గడువు.. జూన్ 4 నుంచి పరీక్షలు

ఇంటర్మీడియట్ తప్పిన విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఈ నెల 18 వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు ప్రకటించారు. పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులకు జూన్ 4 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. మార్కులపై అభ్యంతరాలు ఉన్న విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ చేసుకునేందకు కూడా ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది.

నేడు టెన్త్ ఫలితాలు విడుదల

పదో తరగతి పరీక్షా ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ గురువారం విడుదల చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి బుధవారం ప్రకటించారు. ఇప్పటికే ఇంటర్ ఫలితాలు వెల్లడించిన విద్యా శాఖ టెన్త్ ఫలితాలను కూడా విడుదల చేసేందుకు సిద్ధం చేసింది. 11 గంటల వరకు పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తే నెట్‌లో అందుబాటులో ఉండనున్నాయి.

జేపీఎస్‌లను తొలగిస్తామనే నోటీసులు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామనే నోటీసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, జి.సాయిలు మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రొబేషన్ పూర్తి చేసుకున్న తమను రెగ్యులర్ చేయాలని ఏప్రిల్ 28 నుంచి జేపీఎస్‌లు సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదన్నారు. పంచాయతీ కార్యదర్శులతో చర్చించి సామరస్యంగా పరిశీలించకుండా జాప్యం చేస్తున్నదన్నారు. అంతేకాకుండా సమ్మె కొనసాగిస్తే.. ఉద్యోగాల నుంచి తొలగిస్తామని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ నోటీసును తక్షణమే ఉపసంహ రించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చట్ట వ్యతిరేకంగా ఉందని, సమస్యను పరిష్కరించకుండా యూనియన్లు పెట్టుకున్నారని చర్యలు తీసుకోవడం దుర్మార్గం అన్నారు. యూనియన్ పెట్టుకోవడం ఉద్యోగుల హక్కు ప్రభుత్వ ఉద్యోగులకు, పారిశ్రామిక కార్మికులకు ప్రతి ఒక్కరికి యూనియన్ పెట్టుకునే హక్కు ఉందని సమ్మె చేసే హక్కు ఉందన్నారు. ముఖ్యమంత్రి 3 సంవత్సర తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని మాట ఇచ్చి బెదిరించడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి సమ్మె ను పరిష్కరించాలని కోరారు. పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ అక్షయ ప్రభంజనం



నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించి విజయఢంకా మోగించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో మన్వితరెడ్డికి 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మూడో స్థానంలో నిలిచారు. ఇంద్రజ 991 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో స్థానంలో నిలిచారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సపుర ఫిర్దేస్ 992 మార్కులతో రాష్ట్ర స్థాయి మూడో స్థానంలో, ఎంఈసీ ద్వితీయ సంవత్సరంలో మురళీకష్ణ 981 మార్కులు, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో రితిక అగర్వాల్ 979 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో కార్తీక్ 470 మార్కులకు గాను 465 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం కే. వంశీకష్ణ, జి. వివేకులు 464 మార్కులతో నాలుగో స్థానం సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో చవాన్ భగవతి 440 మార్కులకు గాను 435 మార్కులతో రాష్ట్రస్థాయి మూడవ స్థానంలో నిలిచారు. ఎంఈసి ప్రథమ సంవత్సరంలో శికర్ అగర్వాల్ 482 మార్కులు సిఇసి ప్రథమ సంవత్సరంలో చవాన్ అమీన్ 500 మార్కులకు గాను 484 మార్కులు సాధించారు వీరితోపాటు 400 పై మార్కులు 110 మంది విద్యార్థులు 900 మార్కుల పైన 123 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీ వీరప్ప మాట్లాడుతూ.. అత్యుత్తమ ఫలితాలు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. అధ్యాపక బందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీశైలం డైరెక్టర్లు రాజు గౌడ్, భానుచందర్ రెడ్డి, సుధాకర్ జోషి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ జహీరాబాద్

కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల దృశ్య జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను రైలు ప్రయాణికులను జహీరాబాద్ డీఎస్పీ రఘు ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల ముందు డబ్బులు వివిధ రకాల గిఫ్ట్ ఆర్టికల్స్ ట్రైన్లో తరలిస్తారన్న అనుమానంతో తనిఖీలు చేసినట్లు డీఎస్పీవీ రఘు తెలిపారు. కార్యక్రమంలో సిఐ తోట భూపతి ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ఎం విజయఢంకా



నవతెలంగాణ-జోగిపేట

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అందోల్ నియోజకవర్గం కేంద్రంలో గల ఎస్సార్ఎం జూనియర్ కళాశాల ప్రతీయేడు తన విజయ పరంపరను కొనసాగిస్తున్నది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది. తాజాగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో సీఈసి గ్రూపులో ఎం.సౌజన్య 453/500 మార్కులతో డివిజన్ స్థాయిలో ర్యాంకు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, కరస్పాండెంట్ చంద్రశేఖర్‌లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో పి. మానస 446/470 మార్కులు, బైపీసీలో సునంద 427/440 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో సీఈసి లో నిమిత 972/1000 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఎంపీసీలో ఆర్. పూజ 961/1000 మార్కులు, బైపీసీలో జి. శ్రావణి 953/1000 మార్కులు సాధించారన్నారు. ప్రతీ సంవత్సరంలాగే ఈ యేడు కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. డివిజన్ స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతోనే ప్రతిసారి డివిజన్ స్థాయిలో ఫలితాలలో మొదటి స్థానంలో నిలుస్తున్నామన్నారు.

హిందుత్వం పేరుతో దేశాన్ని నాశనం చేస్తున్నరు

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

నవతెలంగాణ-బెజ్జంకి



సర్వ మతాలు, విభిన్న కులాల, వర్గాల సమ్మేళనమే భారత దేశమని.. నేడు పలు రాజకీయ పార్టీల నాయకులు వారి అధికారం కోసం ప్రజల ఓట్లను దండుకోవడానికి హిందుత్వం పేరుతో మతోన్మాదాన్ని సృష్టిస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని అయా గ్రామాల హనుమాన్ మాలధారులు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై హనుమాన్ ప్రతిమతో శోభాయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే రసమయి హాజరై హనుమాన్ ప్రతిమకు పూలతో అభిషేకం చేశారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో నిర్మించిన నూతన క్యాథలిక్ చర్చిని ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రంలో పీఏసీఎస్ అద్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రసమయి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. మొక్కజొన్న ధాన్యానికి క్వింటాళుకు రూ.1,962 మద్దతు ధర ప్రభుత్వం కల్పించిందని కొనుగోలు కేంద్రాల నిబంధనల ప్రకారం నాణ్యత పాటించి సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు.ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, డైరెక్టర్లు దీటీ రాజు, శ్రీనివాస్,అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పీఏసీఎస్ సిబ్బంది బుచ్చయ్య,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

దోపిడీ చేస్తున్న మిల్లర్లపై కలెక్టరుకు ఎమ్మెల్యే ఫిర్యాదు

మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన ఎర్రవెల్లి నగేశ్, గుంటి లింగయ్య కొనుగోలు కేంద్రాల నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యాన్ని విక్రయంచి తోటపల్లి గ్రామ శివారులోని అపర్ణ రైస్ మిల్ కు సోమవారం తరలించారు. తరుగు పేరుతో 166 బస్తాలకు 120 కిలోలు కోత విదించారని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా వేంటనే స్పందించి జిల్లా కలెక్టరుతో ఫోన్ ద్వార మాట్లాడి సంబధిత మిల్ యాజమాన్యంపై సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ సర్సాపూర్



ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలకు చేపడుతున్న ఆరోగ్య పరీక్షలలో ఇక్కడి నుంచి జిల్లా కేంద్రానికి పంపే కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. మంగళవారం శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పరీక్షల కోసం రిజిస్టర్ ల నిర్వహణ, పరీక్షల కోసం సేకరిస్తున్న శాంపిల్స్ వివరాలు, ఏయే పరీక్షలు ఇక్కడ నిర్వహిస్తున్నారు, ఏయే పరీక్షలకు జిల్లా ఆసుపత్రికి పంపిస్తున్నారు, ఆరోగ్య మహిళా కార్యక్రమానికి వైద్య సిబ్బందే కాకుండా అంగన్వాడీ, ఐకేపీ సిబ్బంది ఏమైనా సహకరిస్తున్నారా అని శివ్వంపేట ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సాయి సౌమ్య, డాక్టర్ సంధ్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్శి షా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు వచ్చే 8 రకాల వ్యాధులపై అవగాహనా కల్పించాలని, వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలను ముందే తెలుసుకుని ఆరోగ్య మహిళా కార్యక్రమానికి తీసుకొచ్చి పరీక్షల చేయాలని ఆయన సూచించారు. గ్రామాలలో పనిచేసే ఏఎన్ఎంల ద్వారా ఎవరెవరికి ఏయే ఇబ్బందులు ఉన్నాయనే విషయం కొంత వరకు తెలిసే ఉంటుందని, అలాంటి వారిని తప్పకుండ ఆరోగ్య మహిళా కేంద్రానికి తీసుకొచ్చి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 6 కేంద్రాలలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మరో 8 ఆరోగ్య మహిళా కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పూర్తిగా మహిళా సిబ్బందితోనే నడిచే ఆరోగ్య మహిళా కార్యక్రమనికి ఇప్పటికే చక్కటి స్పందన లభిస్తోందని, అందుకు అవసరమైన మందులను కూడ అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 8 వందల 52 మంది మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమంలో నమోదు కాగా అందులో 14 వందల 56 మంది నుండి శాంపిల్స్ సేకరించడం జరిగినదని ఆయన అన్నారు. శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది ఏవిదంగా వైద్య సేవలను అందిస్తున్నారనే విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. మరింత బాధ్యతగా పనిచేసి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి,డాక్టర్ సాయిసౌమ్య,డాక్టర్ సంధ్యరాణి, మండల ఆర్ ఐ కిషన్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతకంతో రైతు మృతి

- విద్యుత్ వైర్ తెగి పొలంలో పద్దా పట్టించుకోని అధికారులు
- భార్య కళ్ళముందే భర్త మృతి
- తృటిలో మృతిని భార్యకు తప్పిన ప్రమాదం



నవ తెలంగాణ-మద్దూరు

విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన ధూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండాలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండాకు చెందిన ధరావత్ కోటా నాయక్(49) తన భార్య లక్ష్మితో కలిసి తన వ్యవసాయ పొలంలో వరి కోయించేందుకు వెళ్లారు. వ్యవసాయ బావుల వద్దకు విద్యుత్ సరఫరా చేసే ఎల్‌టీలైన్ పొలంలో తెగిపడింది. ఈ విషయాన్ని రైతు గమనించకపోవడంతో విద్యుత్ వైర్‌పై కాలు వేశాడు. దీంతో భార్య కళ్ల ముందే కోటానాయక్ విద్యుత్ ఘాతకానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కోటా నాయక్ మృతికి కారణమైన విద్యుత్ అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబీకులు డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మృతదేహంతో కుటుంబ సభ్యులు చేర్యాల రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై దూల్మిట్ట విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు వివరణ కోరగా గత పది రోజుల క్రితం కురుస్తున్న వడగండ్ల వర్షానికి విద్యుత్ వైర్లు చాలా చోట్ల తెగిపడ్డాయని తెలిపారు. తెగిపడ్డ విద్యుత్ లైన్లను మరమ్మతులు చేయించుకుంటూ వస్తున్నామని తెలిపారు. రెడ్యానాయక్ తండాలో కోటా నాయక్ పొలంలో విద్యుత్ వైరు తెగిబడిన విషయాన్ని రైతులు ఎవ్వరూ తమ దృష్టికి తీసుకురాలేదని తెలిపారు. విద్యుత్ ఘాతకంతో రైతు మృతి చెందడం దురదృష్టకరమని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు జరిగిన విషయాన్ని నివేదిక పంపించి మృతి చెందిన రైతు కుటుంబానికి నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

నవ తెలంగాణ మెదక్ టౌన్

వ్యక్తిని అందజేసిన కేసులో ఇద్దరు నిధులకు యావ జీవ కార్యవర్గ శిక్ష ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద విధించినట్లు ఎస్.పి శ్రీమతి రోహిణి తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలోజీపల్లి గ్రామానికి చెందిన వేముల నాగమణి భర్త వేముల సాయిలు బీడీలు కొనుక్కునేందుకు రూ.20 2020 జనవరి 7న సాయంత్రం 5.30 గంటలకు తీసుకుని వెళ్లాడని, రాత్రి వరకు ఎదురు చూసినా భర్త ఇంటికి రాలేకపోయేసరికి ఇరుగుపొరుగు వారి వద్ద వెతికారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం 7 గంటల సమయంలో ఆమె భర్త వేముల సాయిలు టేక్మాల్ గ్రామ శివారులో రోడ్డు పక్కన పెద్ద చెరువు వద్ద గాయాలతో పడి చనిపోయి ఉన్నాడని తెలిపారు. అదే గ్రామానికి చెందిన సాయిలు ద్వారా తెలియగా వెంటనే పెద్ద చెరువు దగ్గర వెళ్లి చూడగా తన భర్త వేముల సాయిలు తలకు గాయమై రోడ్డు పక్కన చనిపోయి పడి ఉన్నాడని తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన భర్తను చంపాలనే ఉద్దేశంతో ఏదో గుర్తు తెలియని ఆయుధంతో తలపై బలంగా కొట్టడం వల్ల తీవ్ర గాయాలయి చనిపోయినాడని తెలిపారు. అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడంతో సాలోజిపల్లి గ్రామానికి చెందిన వేముల సాయిలు మరణానికి సంబంధించిన కేసు విచారణలో అతని భార్య వేముల నాగమణి, అదే గ్రామానికి చెందిన దండగుల యాదయ్య అలియాస్ యాదవ్‌తో అక్రమ సంబంధం పెట్టుకుని జీవనం సాగిస్తుందని తెలిపారు. వీరి సహజీవనానికి భర్త వల్ల ఇబ్బంది ఉంటుందని భావించిన ఆమె భర్తను చంపాలని పన్నాగం వేసుకొని దండగల యాదయ్య సహాయంతో తన భర్తను చంపినట్లు తెలిపారు. సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద మంగళవారం నిందితులు దండుగుల యాదయ్య అలియాస్ యాదుల్, వేముల నాగమణికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

క్రైం కార్నర్

మహిళను పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

నవ తెలంగాణ మెదక్ టౌన్

మహిళను వివాహం చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తికి మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మహిళకు ఆరు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగిందని, ఆమెకు ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. ఒకటిన్నర సంవత్సరం క్రితం కరెంట్ షాక్ తగిలి ఆమె భర్త మరణించాడని పేర్కొన్నారు. అప్పటి నుంచి అత్తగారి ఇంట్లోనే కలిసి ఉంటుందన్నారు. వారిది ఉమ్మడి కుటుంబమని, తనకు ఇద్దరు మరుదులు ఉన్నారని, చిన్న మరిది సురేష్‌కు పెళ్లి కాలేదని తెలిపారు. ఆమె భర్త చనిపోయినప్పటి నుండి సురేష్ ఆమె కు మాయమాటలు చెప్పి నీకు ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారని, నువ్వు ఎక్కడికి వెళ్లకు నేనే చూసుకుంటానని, నేనే పెళ్లి చేసుకుంటానని నమ్మించి అప్పటి నుండి మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడని తెలిపారు. గత నెల నుండి ఆమె మరిది పెళ్లి చేసుకోవాలని అడగా నేను పెళ్లి చేసుకోను అని తెలపడంతో సురేష్‌పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారని తెలిపారు. నేరాన్ని విచారించి సాక్షాదారాలను కోర్టుకు నివేదించామన్నారు. సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి పి లక్ష్మీ శారద మంగళవారం నిందితుడు ధరవత్ సురేష్‌కు 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధించారని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ వెల్దుర్తి



విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెం దిన సంఘటన మండల పరిధిలో చర్లపల్లి తండా శివారులో వ్యవసా య పొలంలో మంగళవారం చోటు చేసుకుంది బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సేరిలా గ్రామానికి చెందిన గురు నాగులు(45) తన వ్యవసాయ పొలంలో కూరగాయల చెట్లకు పురుగుమందు పిచికారీ చేయడానికి భార్య పద్మతో కలిసి వెళ్లారు. పరిసరాల్లో నీళ్లలేక బోరు మోటార్ ఆన్ చేస్తామంటే కరెంటు సరఫరా బంద్ అయ్యింది. పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్‌పై మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై స్తంభాలపైనే ప్రాణాలు కోల్పోయాడు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్గం నిమిత్తం మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ రామచందర్ రెడ్డి తెలిపారు. మృతునికి ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఉదయం వరకు మాట్లాడి అకస్మాత్తుగా మరణించడంతో సేరిలా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి

పురులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దూరు



పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న చెందిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన మానేపల్లి పరశురాములు(37) గ్రామంలో తాపీ మేస్త్రి గా పనులు చేసుకుంటూ వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంట నష్టం పోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు అధికమయ్యాయి. ఈ క్రమంలో పరశురాములు తాగుడుకు బానిసై మద్యం మత్తులో తన ఇంటి వద్ద ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హనుమకొండ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరశురాములు మృతి చెందారు. మృతునికి భార్య శోభ కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నార్సింగి



లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో నార్సింగి మండల కేంద్రానికి చెందిన యువకుడు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఇంటి నుండి బయలుదేరినవారు తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోవాలంటే మనం వాహనం జాగ్రత్తగా నడపడం ఒక్కటే కాదు, ఎదుటి వారు కూడా జాగ్రత్తగా నడిపితేనే తిరిగి చేరుకోగలం. ఇది నేటి వాస్తవం. ఆదివారం నార్సింగి పట్టణానికి చెందిన ఓ జంట పెళ్లి జరిగింది. పెళ్లి రిసెప్షన్ సోమవారం రామాయంపేట పట్టణంలోని శ్రీ వినాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. నార్సింగికి చెందిన ఎండీ రియాన్(19), ఎండీ తన్వీర్(19) ఆ విందులో పాల్గొని ద్విచక్ర వాహననంపై అర్ధరాత్రి 1.30 గంటలకు తిరిగి బయలుదేరారు. ఎక్కల్ దేవ్ బండ వద్దకు చేరుకోగానే వెనుక వైపు నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో తన్వీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రియాన్ పొట్ట, నడుముపై నుండి లారీ చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రియాన్ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించాడు. రియాన్‌కి ఇద్దరు అక్కలు. అతని తల్లి దండ్రులకు అతను ఒక్కడే మగ సంతానం. అల్లారు ముద్దుగా పెంచుకున్న చేతికి అంది వచ్చిన కొడుకు మృతిపై అతని తల్లిదండ్రుల రోదనలు అందరినీ కలచివేశాయి. పోలీసులు కేసు నమోదు చేసి దరయాప్తు చేస్తున్నారు.

మహేష్ స్వామిని సన్మానించిన ఎంపీ బీ.బీ పాటిల్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట శుభకార్యాలకు హాజరైన జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ గారు ఏం.ఎ జ్యోతిష్యం పూర్తి చేసి అర్చక పురహితంలో ఉంటూ అధ్యాపకులుగా సేవలందిస్తూ.. వీరశైవ ధర్మన్ని ఆచరిస్తూ.. నలుగురితో ఆచరింపజేయడానికి నిరంతరం కృషి చేస్తున్న మడుపతి మహేష్ స్వామిని ఎంపీ బి.బి పాటిల్ శాలువా ఘనంగా సన్మానించారు. మహేష్ స్వామి ఇటీవలే నంది పురస్కారాన్ని సైతం అందుకున్నారు. అయితే మంగళవారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బి.బి పాటిల్.. మహేష్ స్వామిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మునుమందు మరెన్నో సత్కారాలు అందుకోవాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం రాష్ట్ర నాయకులు అడిగే జగదీశ్వర్,సులగంటి సిద్ధేశ్వర్ సంగారెడ్డి జిల్లా సమాజం గౌరవ అధ్యక్షులు బాబు పటేల్, ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, వీరన్నపాటిల్, ఈశ్వరప్ప, రాచన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ సంగారెడ్డి

డీఎస్పీని సన్మానించిన సీఐ, పీఈటీలు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు

నవతెలంగాణ-నారాయణఖేడ్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నూతన డీఎస్పీ వెంకటరెడ్డిని సీఐ రామక్రిష్ణరెడ్డి, పీఈటీలు, టీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మారుతి, ఖేడ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాజిద్‌లు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. పీఈటీలు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు తనను కలువడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తాను కూడా చిన్నప్పుడు మంచి క్రీడాకారుడుని అని గుర్తు చేశారు. వీలునప్పుడు తాను కూడా బ్యాడ్మింటన్ ఆడటానికీ సమయం కేటాయిస్తానన్నారు.

అమర్‌నాథ్‌రెడ్డికి డాక్టరేట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీల ద్వారా పోర్ట్ పోలియో మేనేజ్ మెంట్ సేవలపై పెట్టుబడి దారుల అవగాహన అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధక విద్యార్థి బి.అమర్ నాథ్ రెడ్డిని డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం బిజినెస్ స్కూల్ హైదరాబాద్ పూర్వ ప్రొఫెసర్ ఎ.శ్రీరామ్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పెట్టుబడిదారుల ముందస్తు కొనుగోలు అవసరాలు, కొనుగోలు అనంతర సేవలు, ప్రమాద అవగాహన, వార్షిక నిర్వహణ సదుపాయాలను అంది ంచే పోర్ట్ ఫోలియో మేనేజ్ మెంట్ సేవలపై, పెట్టుబడ దారుల నిర్ణయాలపై నాటి ప్రభావాన్ని ఈ అధ్యయనంలో విశ్లేషించినట్టు తెలిపారు. పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్ సేవల్లో పెట్టుబడి పెట్టడానికి నిర్ణయాలు తీసుకునే ముందు, కొను గోలుకు ముందు, ఆ తరువాత అవసరాలను జాగ్రత్తగా విశ్లేషించాలని పెట్టుబ డిదారులకు సూచించామని, అలాగే ప్రమాద విశ్లేషణ మొత్తం సంతృప్త స్థాయి లను గణనీయంగా ప్రభావితం చేస్తుందని కనుగొన్నావ న్నారు. అమర్ నాథ్ రెడ్డి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ గీతం బిజినెస్ సూల్ హైదరాబాద్ డైరెక్టర్లు ప్రొఫెసర్ వినయకుమార్ అప్పరాజు, ప్రొఫెసర్ బి.కరుణాకర్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

స్రవంతి జూనియర్ కళాశాలకు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు





నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్షల్లో జహీరాబాద్ పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి మరోసారి చాటుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచారి తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంఈసీ గ్రూపులో చదువుతున్న నిశిరకు 500 మార్కులకు గాను 486 సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిందన్నారు. సీఈసీ మొదటి సంవత్సరంలో ముంత జీబ్ అద్నాన్ 500కు గాను 468 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచాడన్నారు. బైపీసీ సెకండియర్‌లో గౌరీ రుద్రాక్షకు 1000 మార్కులకు గాను 978తో కళాశాల ర్యాంకర్‌గా నిలిచారన్నారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో లీనాకు 1000 మార్కులకు గాను 966, సమీరాకు 964 మార్కులు వచ్చాయన్నారు. ఎంపీసీలో సైబాస్‌కు 1000కి గాను 944, శివకుమార్‌కు 981, మదిహా 948 మార్కులు సాధించారన్నారు. విజేతలను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు సిబ్బంది మిఠాయిలు తినిపించి సంబురాలు నిర్వహించారు. తక్కువగా మార్కులు వచ్చాయని అధైర్య పడకుండా.. ఇంప్రూవ్‌మెంట్ ద్వారా మార్కులు పెంచుకోవచ్చన్నారు.

రాయల్ కళాశాల విద్యార్థులకు ఉత్తమ మార్కులు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి.. ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సి పాల్ కృపానిధి అన్నారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో మెహరీన్ సుల్తానా 465, యూస్రా అయేషా 462, సయ్యద్ అబ్దుల్ రహీం 461, ద్వితీయ సంవత్సరంలో కే.సాయి కృష్ణ 965, రేహన్ రంజీ 920 బైపిసి ప్రథమ సంవత్సరంలో అమీనా కౌసర్ 428, ఆర్. బిందు 425, డి శ్రీ వైష్ణవి 422, ఎం ఏ. హది 421, బైపిసి ద్వితీయ సంవత్సరంలో తస్నీం మలిహా 969, సీఈసీ ప్రథమ సంవత్సరంలో అస్మా ఫాతిమా 430. సిఇసి ద్వితీయ సంవత్సరంలో తస్నీమ్ తరనుం 964, ఎంఇసి ప్రథమ సంవత్సరంలో పి. సాత్విక 475 ఆ ఆయా విభాగాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. మార్కుల సాధనలో అహర్నిశలు సహకరించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

అల్గోల్ మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



K Anil Kumar BIPC - 427/440



ALLAUDDIN MPC - 462/470

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ సమీపంలోని అల్గోల్ మైనారిటీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు 2022-23 ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ జమీల్, రాములు తెలిపార ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 100 శాతం, ఎంపీసీలో 97శాతం ఫలితాలతో ప్రభంజనం సృష్టించారన్నారు. ఎ. అనిల్ బైపిసిలో 427 /440 మార్కులు, ఎంపీసీలో కిషోర్ 464 / 470 అల్లావుద్దీన్ 462 /470 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ కె.ఎస్. జమీల్ మరియు జే. రాములు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-జోగిపేట



ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగిపేట ప్రశాంత్ ఒకేషనల్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన భానుప్రియ ఎంఎల్‌టి గ్రూపులో 464/500 మార్కులు సాధించి డివిజన్లో ర్యాంకు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఆర్. ప్రభాకర్ గౌడ్, ప్రిన్సిపల్ యాదులు తెలిపారు. ఎంఆర్‌హెచ్ డబ్ల్యు (ఎఫ్) గ్రూపులో కళాశాల చెందిన బి. నికిత 459/500 మార్కులు సాధించినట్టు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టి గ్రూపులో కృష్ణవేణి 962/1000 మార్కులు సాధించింది. ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) గ్రూపులో జి. సౌమ్య 960/1000 మార్కులు సాధించింది. కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

బుదేరా కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్‌గా చామ్



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్‌గా హెూర్చామ్ కొంఘూర్ (చామ్) మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు బ్యాంకు మేనేజర్‌గా పని చేసిన కల్పన గుమ్మడిదల మండలం బొంతపల్లికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో పంజాబ్ రాష్ట్రంలోని కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్‌గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చామ్‌ను బ్యాంకు సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యమం మరింత ఉధృతం..

నవతెలంగాణ-న్యాల్‌కల్



సమస్యల పరిష్కారానికి 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. కాబట్టి సమ్మెను మరింత ఉధృతం చేయనున్నట్టు ఐకేపీ వీవోఏలు చెప్పారు. ప్రభుత్వం స్పందించి.. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపబోమని స్పష్టం చేశారు.

తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శం

- రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ పల్లెలు యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుల్లో 38 శాతం తెలంగాణకు దక్కడమే ఇందుకు నిదర్శమన్నారు. జిన్నారం మండల పరిధిలోని అండూరు, మంగంపేట్, సోలక్పల్లి జిన్నారం, జంగం పేట్, వావిలాల, ఖాజీపల్లి, నల్తూరు కొడకంచి, మాదారం గ్రామాల్లో రూ.2 కోట్ల 5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. నల్తూరు గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, వీధి దీపాలు, నర్సరీలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, ట్రాక్టర్లు అందించడం లాంటి సంక్షేమ పథకాలతో తెలంగాణ యావత్తు దేశంలోనే అభివృద్ధి పథంలో ముందు ఉన్నదన్నారు. రైతులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ప్రతీ గ్రామంలో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఖాజీపల్లి గ్రామంలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు ఖదీర్, వెంకటయ్య, సుశాంతి నవనీత్ రెడ్డి, పులిగిల్ల ప్రకాశం చారి, చిట్ల సత్యనారాయణ, శెట్టి శివరాజ్, జనార్ధన్, సరిత సురేందర్ గౌడ్, అంత రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపీటీసీలు జానా బాయ్, భార్గవ్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ లావణ్య నరేష్, నాయకులు గద్దె నరసింహ, ఆకుల నవీన్, నర్సింగ్‌రావు, సాయి భరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన టీఎస్‌యూటీఎఫ్ నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన జిల్లా విద్యాధికారి(డీఈఓ) వెంకటేశ్వర్లును తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) సంగారెడ్డి జిల్లా నాయకత్వం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం టీఎస్‌యూటీఎఫ్ పూర్తి సహకారం అందిస్తుంద న్నారు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమైన వర్క్ అడ్జస్ట్మెంట్ రద్దును పూర్తిగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల మెడికల్ బిల్స్, ఎఫ్ఎస్, అలవెన్స్, ఇతర బిల్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కోరారు. దానికి డీఈవో స్పందిస్తూ.. ఉపాధ్యాయ సంఘాల తోడ్పాటుతో జిల్లాలో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి, జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శులు బి.యేసప్ప ఏం.శామయ్య, ఎం. అమరేశ్వరి, టి.వి. రామలక్ష్మి, బి. అరుణ శ్రీ, బి. సాయి తేజ, ఏ.జగన్మోహన్, వి.అనురాధ, చందర్ రాథోడ్, నాయకులు జి. ప్రభాకర్, ఎం.జ్యోతి, సంతోష్ కుమార్, కృష్ణమూర్తి, దుర్గయ్య, విట్టల్, అంజయ్య, ఏ.వెంకయ్య బి.సాయన్న, లక్ష్మయ్య, శంకర్ రాథోడ్, సుభాష్, బదిరుద్దీన్, విజయ్ కుమార్, కమలాకర్‌రావు, నరేందర్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గాయత్రీ కళాశాల విజయ పరంపర

నవతెలంగాణ-జహీరాబాద్



ఉత్తమ ర్యాంకులు సాధించిన గాయత్రీ కళాశాల విద్యార్థులు

జహీరాబాద్ పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల తన విజయ పరంపరను కొనసాగిస్తూనే ఉన్నది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో.. ఎంపీసీలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి మరోమారు సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శాంతకుమార్ మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు మరో సారి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధి ంచారని.. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల సిబ్బంది, అధ్యా పకులందరి కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎంపీ సీతో పాటు బైపీసీలో కూడా తమ విద్యార్థులు ర్యాంకులు సాధించేందుకు తీవ్రస్థాయిలో పోటీ పడ్డారన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం.సాయివాణి 466/470 మార్కులు సాధించి స్టేట్‌లో నెంబర్ వన్, జహీరాబాద్ టౌన్ టాపర్‌గా నిలిచిందన్నారు. వైష్ణవి 464/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించిందన్నారు. బైపీసీ మొదటి సంవత్సరంలో శ్వేత 434/440, ఖైఫ్ 434/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకుతో పాటు.. జహీరాబాద్ టౌన్ టాపర్‌లుగా నిలిచారన్నారు. బైపీసీ రెండో సంవత్సరంలో ఎర్రగొల్ల మోనిక 990/1000, సింధు 990/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకుతో పాటు జహీరాబాద్ టౌన్ టాపర్లుగా నిలిచారన్నారు. ఎంపీసీ సెకం డ్ ఇయర్‌లో సోమశేఖర్ 986/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు. ఎంఈసి ద్వితీయ సంవత్సరంలో కావ్యశ్రీ 986/1000 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులందరూ ఉత్తమ మార్కులు సాధించి.. చరిత్ర సృష్టించారనా న్నరు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అన్ని విధాలుగా సహకరించ డంతోనే రాష్ట్రస్థాయి, జిల్లా, పట్టణ స్థాయిలో ర్యాంకులు సాధించగలుగుతున్నామన్నారు. ఇంకా మెరుగైన మార్కులు సాధించే విద్యార్థులు చాలా మంది ఉన్నారని.. ఇంప్రూవ్మెంట్ రాసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది కనుక దాన్ని సద్వినియోగం చేసుకుని మరోమారు సత్తా చాటాలన్నారు.

కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 88.18శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కల్హేర్



మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరములో 76.42 శాతం, రెండో సంవత్సరములో 88.1శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ అసాద్ పారూక్ బొమ్మిడి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 123 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 94మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారని, ఇందులో 76.42శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. రెండో సంవత్సరంలో 110మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97మంది ఉత్తీర్ణులు అవ్వగా 88.18శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.నరేందర్ (బైపీసీ)440కు గాను (317) మార్కులు, సిహెచ్ అనిత (ఎంపిసి) 470కు గాను (334)మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారన్నారు. ఇంటర్ రెండో సంవత్సరంలో శశిరేఖ(ఎంపిసి) విద్యార్థి 1000 మార్కులకు గాను (817)మార్కులు, బి. హరిత బైపిసి 1000 మార్కులకు గాను (814) మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని శారదా హాస్పిటల్ ఆవరణలో మంగళవారం అగ్నిమాపక శాఖ అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి ఎస్. శ్రీకాంత రెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది, వార్డు బాయ్‌లు, అటెండర్స్, సిబ్బందికి అనుకో కుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలను ఎలా ఆర్పాలి.. అగ్నిమాపక సామగ్రిని ఎలా వినియోగించాలి? అన్న అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఫైర్ వాట ర్ వ్యాన్ ద్వారా నీటిని వెదజల్లుతూ ఐదంతస్తుల వరకు నీటి ని ఎలా వినియోగించగలమో నమూనా ప్రదర్శన ద్వారా వివరించామన్నారు. ప్రమాదం జరగ్గానే రోగులు, సాధారణ ప్రజలు భయాందోళనకు గురవుతారని, అలాంటి సమయంలో వారికి ధైర్యం ఇవ్వాలని, బయటకు వెళ్ళేందుకు సరైన దారి చూపించి వారిని రక్షించే చర్యలను తీసుకోవాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి, కోహిర్ మండలాలకు చెందిన బిలాల్పూర్, గోటిగార్పల్లి, సిద్ధపూర్‌తాండా, జాడిమల్కాపూర్ గ్రామాల మహిళా రైతులకు సేంద్రియ ఎరువులు, కషాయల పై మంగళవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు కేవీకే శాస్త్రవేత్తలు తెలిపారు. భూసారా పరీక్ష నిపుణులు డిడిఎస్- కెవికె శాస్త్రవేత్త ఈ.స్వామి మాట్లాడుతూ.. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య తయారీ విధానం, పంచగవ్యలో ఉండే పోషకాలు, ఎంత మోతాదులో వాడాలి, నిలువ కాలము, ఏ సమయంలో వాడాలో ఆచరణాత్మక ప్రదర్శన చేసి చూపించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డి.డి.ఎస్- కెవికె ఏన్. స్నేహాలత మాట్లాడుతూ.. సేంద్రియ పద్ధతుల్లో చిడ పీడలను నివారించే దశపర్ని కషాయం తయారీ విధానం, ఎంత మోతాదులో వాడాలి, ఎప్పుడు వాడాలి అనేది ఆచరణాత్మకంగా చూయించారు. దీంతో పాటు ఆకు మచ్చ తెగులును నివారించడానికి పుల్లటి పెరుగు ద్రావణం మరియు ఎండు తెగులును తట్టుకోవ డానికి ట్రైకోడర్మ విరిడి తో విత్తన శుద్ధి, భూమిలో పెంట ఎరువుతో వేసి నివారించే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ సంఘం సూపర్ వైజర్ చుక్కమ్మ, నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ మహిళా రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఆర్డిఓ రమేష్ బాబు అన్నారు. మంగళవారం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రం మహిళలు కుట్టిన క్లాత్ బ్యాగుల ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో విస్తృతంగా క్లాత్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తామన్నారు. మహిళల అభివృద్ధి కోసం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ బ్యాగులను మానుకొని క్లాత్ బ్యాగులను వాడటం వలన భవిష్యత్తు తరాలకు, మన ఆరోగ్యానికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. తాత్కాలిక వెసులుబాటు కోసం ప్లాస్టిక్ కవర్స్ వాడడంతో మనం తినే తిండి, తాగే నీరు, భూమి కలుషితమై మన మనుగడకే ప్రమాదం పొంచి ఉందని అందుకే ప్లాస్టిక్ బ్యాగులను నివారించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ బ్యాగుల నివారణ కోసం మున్సిపాలిటి తరపు నుండి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు తాత్కాలిక అవసరాల నిమిత్తం ప్లాస్టిక్ కవర్లు వాడటం మూలంగా మురికి కాలువలలో చేరడం, వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడం లాంటి ఇబ్బందులు వస్తున్నాయనీ, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో క్లాత్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ బ్యాగుల నివారణకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరినారు. ఈ సభకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ , ప్రముఖ స్త్రీవైద్యులు డా.ఎ.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని అర్బన్ లోకల్ బాడీస్ లో ప్లాస్టిక్ బ్యాగులను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2016 లోనే ఉత్తర్వులు జారీ చేసిందని డా.విజయలక్ష్మి అన్నారు. మన దేశంలో సగటున ఒక్కో పౌరుడు సాలీనా 12 కేజీల ప్లాస్టిక్ బ్యాగులు వాడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగుల వలన పర్యావరణానికీ, పారిశుధ్యానికీ, ప్రజారోగ్యానికీ తీరని నష్టం జరుగుతుందనీ , ప్రభుత్వాలే కాక ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత స్థాయిలో ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి, శాలువాలతో సత్కరించారు.ఈ సభలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, కార్యదర్శి డా. కె.శివబాబు, ట్రెజరర్ యస్.మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వెంకటేశంప్రముఖ వ్యాపారవేత్త, షేక్‌వలిటీచర్, శ్వేత కుట్టుశిక్షణా కేంద్రం ఇన్‌చార్జి, నర్సింలు, రామచంద్రయ్య రిటైర్డ్ టీచర్, ఐ.ప్రతాప్ కుమార్ లెక్చరర్, చంద్రప్ప ఆర్.టి.సి, పూలమ్మ సోషల్ వర్కర్, శ్రీనివాస్, హరీష్, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

సన్‌రైజ్ ఆధ్వర్యంలో 8వ సారి రక్తదాన శిబిరం



నవతెలంగాణ-సంగారెడ్డి

మంగళవారం డాక్టర్ స్వామిగౌడ్ పుట్టినరోజును పురస్కరించుకొని సన్‌రైజ్ హాస్పిటల్ ఆవరణలో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ సారి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ స్వామిగౌడ్ మాట్లాడుతూ.. సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలతోపాటు.. ప్రతీయేడు రక్తదా న శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేసుకోలేమని.. రక్తం దానం చేయడంతో ఆపదలో ఉన్నప్పుడు వారిని కాపాడుకోగలుగుతామన్నారు. ప్రతీ ఆరు నెలలకొకసారి రక్తం ఇవ్వడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు గురైనప్పుడు, ఆపరేషన్ చేసినప్పుడు రక్తం ఎంతో అవసరం పడుతుందన్నారు. చారిటబల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వారి అవసరాలు కనుగుణంగా సహాయం చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో చనిపోయిన వాళ్ళ పిల్లలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, సంతోష్ గౌడ్, డాక్టర్ మల్లిక, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ప్రకాష్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఆంథోనీస్ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-సంగారెడ్డి

మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సెయింట్ ఆంథోనీస్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మెన్ సాల్మన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో రాష్ట్ర మొదటిస్థానం, మిగతా విభాగాల్లో సంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో తమ కళాశాల నిలిచిం దన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం. శిల్ప 467, ఈ. శంభుని 467, కే. వైశాలి 465, ఎంపీసీ ద్వితీయ సంవ త్సరంలో బి. శివాని 986, జె.సంధ్య 977, సిహెచ్. భవాని, పి.నందిని లకు 972, బైపిసి మొదటి సంవత్సరంలో కే.నందిని 434, బి జాహ్నవి, ఎల్. కీర్తన, ఆర్. రిషిక లకు 427, హపత మీనజ్ 424, బైపిసి ద్వితీయ సంవత్సరంలో నబీలా తహిమ్ 981, షాఫిమా కౌసర్ 977, కావ్య బి.ప్రశాంతి లకు 976, సీఈసీ మొదటి సంవత్సరంలో మిస్బా మెహరీన్, బి. సుబిలకు 469, మధుమిత 457, పి స్నేహ 453, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో అదిబా మహవిన్ 969, చరితాశ్రీ 964, తారా చౌదరి 923, ఎం ఇ సి మొదటి సంవత్సరంలో దీపిక చౌదరి 483, అఫిఎనజ్మిన్ 481, లలితా చౌదరి 465, ఎం ఈ సి ద్వితీయ సంవత్సరంలో బి. అక్షయ 977 ఎం. భవాని 937, సుమన్ చౌదరి 930, మార్కులు సాధించినందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈ. జ్యోతి రెడ్డి, డైరెక్టర్ ఈ జై బాల్‌రెడ్డి కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్వీ విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్ ఫలితాలలో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి.. ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో బి.అక్షయ 987 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకున్నదన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో సానియా ఫాతిమా 985 మార్కులు, సీనియర్ సిఇసి విభాగంలో ఎం.నందిని 974 మార్కులు, సీనియర్ ఎన్ఈసి విభాగంలో పి.శివసాయి తేజ 973 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో ఏ. మనోజ్ కుమార్ 464, జూనియర్ బైపీసీ విభాగంలో ఏ. కావేరి 428, జూనియర్స్ సీఈసీ విభాగంలో కె.శ్రీమాన్ 455, జూనియర్ ఎం ఈసి విభాగంలో కె. రాజ్ రోషన్ 468 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపల్ పి.రామకృష్ణారెడ్డి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అధ్యాపక బృందానికి. విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని మంగళవారం సంగారెడ్డి యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ కొనసాగించే విధంగా కోర్టు కేసును వెకెట్ చేయించాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తద్వారా తీర్చాలన్నారు. జడ్పీ జిపిఎఫ్, ఈఎల్ఎస్ సరెండర్, మెడికల్ బిల్స్ తదితర సప్లమెంటరీ బిల్స్ అన్నింటిని క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శులు ఏం.అమరేశ్వరి, బి. సాయితేజ, బి. ఎశప్ప, ఎం. శామయ్య, ఏ. జగన్మోహన్ టీవీ. రామలక్ష్మి, వి. అనురాధ, చందర్ రాథోడ్, నాయకులు విజయ్ కుమార్, జి. ప్రభాకర్, ఎం. జ్యోతి, సంతోష్ కుమార్, కృష్ణమూర్తి, దుర్గయ్య, విట్టల్, అంజయ్య, ఏ. వెంకయ్య ,బి .సాయన్న, లక్ష్మయ్య, శంకర్ రాథోడ్, బద్రుద్దీన్, కమలాకర్ రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

23వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె



నవతెలంగాణ-సంగారెడ్డి


ఐకెపి వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డు పాత డిఆర్డిఏ ఆఫీస్ ఎదురుగా గత 23 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, కంది మండలాల కార్యదర్శులు సుమలత, స్వప్న మాట్లాడుతూ.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డు లను ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాల ని.. 10 లక్షల సాధారణ బీమా కల్పించాలని కోరారు. గ్రామ సంఘాల బ్రీడింగ్లతో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలను వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తక్షణమే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమించే విధంగా చేయాలన్నారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ, ఉమా, వీరేశం, రాజిరెడ్డి, భాగ్యలక్ష్మి, సువర్ణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో తూప్రాన్ గీతా కళాశాల విద్యార్థుల జయభేరి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్ ఫలితాలలో తూప్రాన్ గీతా కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారు. యం.పి.సి విభాగంలో ఆర్.శ్రీజ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచారు. బై.పి.సి విభాగంలో యస్.మనోజ్ కుమార్ 440 మార్కులకుగాను 429 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే సి.ఇ.సి విభాగంలో యం.డి. సబూర తస్నీమ్ 500 మార్కులకుగాను 489 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, యం.వి కృష్ణ , ప్రిన్సిపాల్ టి.రాజు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



యువజన సంఘం అధ్యక్షులుగా దాడిగ నరేష్



నవతెలంగాణ-నర్సాపూర్ : జాతీయ మాలమహనాడు మెదక్ జిల్లా నూతన యువజన సంఘం అధ్యక్షులుగా నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన దాడిగ నరేష్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి పిలి సుధాకర్, బైరి రమేష్‌లు నరేష్‌కు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా దాడిగ నరేష్ మాట్లాడుతూ యువతలో అంబేద్కర్ ఆశయాలను తీసుకెళతానని అన్నారు . ఆయన వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు రైకం శ్రీరాములు, మెదక్ జిల్లా మాలమహనాడు జిల్లా అధ్యక్షులు కలూరి సంజీవ నాయకులు యాదగిరి, బాబు రావు , చందు, శ్రీకాంత్, అనిల్, శ్రీపాల్ తదితరులు ఉన్నారు

కళాశాల టాపర్‌గా అంకిత



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని రాయరావ్ సరస్వతి స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో వందమంది విద్యార్థులకుగాను 50 మంది ఉత్తీర్ణులయ్యారు. 50% పలితా నమోదయ్యాయి ప్రథమ సంవత్సరంలో 120 మంది విద్యార్థులకుగాను 71 మంది ఉత్తీర్ణులయ్యారు. 59% ఉత్తీర్ణత నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని డి.అంకిత 916 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందన్నారు. తల్లిదండ్రులకు ఇటు కాలేజీకి మంచి పేరు తెచ్చినందుకు అభినందించారు.

వర్షంతో అన్నదాత ఆగమాగం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి నిజాంపేట సబ్ మార్కెట్‌లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి పోయిం ది. తడిసి పోయిన వరి ధాన్యాన్ని చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ "ఎద్దు ఏడ్చిన ఎవుసాం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని" రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరి ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలని,అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసినట్లు అయితే రైతులకు మేలు చేసిన వారు అవుతారని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆపదలో ఉన్న వారికి ఎల్ఓసి వరం లాంటిది

మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండి వైద్యపరంగా ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు ఎల్ ఓ సి ఒక వరం లాంటిదని తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ పేర్కొన్నారు మంగళవారం తూప్రాన్ పట్టానానికి చెందిన బి వెంకటేష్ నిజాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాంతో మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రోత్సాహంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు ఈ సందర్భంగా నంద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడేనన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న కెసిఆర్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు సిద్ది రాములు పాల్గొన్నారు.

నిరుపేద వివాహానికి పుస్తెమట్టెల పంపిణీ

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండలంలోని ఎదుల్లాపూర్ గ్రామంలో తన స్వంత డబ్బులతో కేహెచ్ఆర్ ట్రస్ట్ చైర్మన్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కల్లూరి హనుమంతరావు పుస్తెమట్టెలను అందజే శారు. ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన బాలకుందు లక్ష్మి - నారాయణ దంపతుల కూతురు కావ్యశ్రీ వివాహానికి మంగళవారం కేహెచ్ఆర్ ట్రస్ట్ అధినేత కల్లూరి హనుమంతరావు పుస్తెమట్టెలను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కేహెచ్ఆర్ మాట్లాడుతూ పేదింటి వివాహాలకు అవసరమైన సహాయ, సహకారాలను తప్పకుండ అందిస్తామన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా తన కూతురు వివాహానికి పుస్తెమట్టెలను అందించిన ఎదుల్లాపూర్ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు దంపతులకు బాలకుందు నారాయణ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చెన్నాపూర్ సర్పంచ్ బోల్ల భారతి బిక్షపతి, పెద్దగొట్టిముక్కుల మాజీ సర్పంచ్ మన్నే నర్సిములు, చెన్నాపూర్ ఉపసర్పంచ్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని కల్వకుంటకు చెందిన కమ్మరి బిక్షపతి (40) ఆదివారం మధ్యాహ్నం గ్రామ శివారులో చేపలు పట్టడానికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతుకుతుండగా, మంగళవారం ఉదయం సమయంలో గ్రామ శివారులో అవుసుల కుంటలో బిక్షపతి శవమై నీటిపై తేలి ఉండడాన్ని గమనించారు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో జారీ పడి నీటిలో మునిగి చనిపోయినట్లు మృతుని తల్లి నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ శేరి నారాయణరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు ఒక్క లక్ష 50 వేల రూపాయలు విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ సాయిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా హెూమం కార్యక్రమం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం పురస్కరించుకుని హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గణపతి హెూమంతో పాటు హనుమాన్ విగ్రహానికి చందన పూజ పంచవ్రత పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంజన్న స్వామికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన కార్యక్రమం కల్పిస్తున్నారన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్ర కాల సమయంలో హనుమాన్ శోభ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు పంచాంగం రమణ, గురు స్వామి మహేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ అండ్ కొండల్ రెడ్డి, హనుమాన్ స్వాములు నరసింహ రెడ్డి, రంజిత్, నరేష్, రావిపల్లి రవీందర్ రెడ్డి, ఆకుల మహేష్, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

బాలరాజ్ నోరు అదుపులో పెట్టుకో



నవతెలంగాణ-చేగుంట : బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతిపై, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లపై అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలరాజ్ తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన మాయావతిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఇకమీదట ప్రవీణ్ కుమార్‌ను, బీఎస్పీ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.

ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై సమావేశం

నవతెలంగాణ-మెదక్ రూరల్ : ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఆశా కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉండే విధంగా నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని ఆశాకుమార్ పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం సంగారెడ్డి సమన్వయకర్త డాక్టర్ సరిత, ఏరువాక కేంద్రం సిద్దిపేట సమన్వయకర్త విజయ్ కుమార్, వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త శ్రీమతి శోభా రాణి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రవికుమార్ , ప్రతాప్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-నర్సాపూర్



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మంగళవారం నర్సాపూర్ మండలం పరిధిలోని పెద్ద చింతకుంటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులు అకాల వర్షాలతో తల్లడిల్లుతున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, తేమ శాతం కాస్త అటు ఇటు ఉన్న తూకం వేయాలన్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ మిల్లర్లు కూడా 24 గంటలలోగా ధాన్యం దించుకునేలా తెచ్చుకోవాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన చేయాలని అధికారులకు సూచించారు . జిల్లాలో ఇప్పటి వరకు 382 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 6,458 మంది రైతుల నుంచి రూ.56.77 కోట్ల విలువ గల 27,560 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.7.18 కోట్లను ఖాతాలో జమ చేశామని, త్వరలో మిగతా డబ్బులను రైతుల ఖాతాలో జమచేస్తామన్నారు. కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ అధికారులు, కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోరుకునే వారికి సువర్ణ అవకాశం

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఇంటర్మీడియట్ పూర్తి చేసి టెక్నాలజీని కెరీర్‌గా ఎంచుకుని శిక్షణ పొందుతూనే ఉపాధి అవకాశం పొందవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ టెక్-బి ఒక సంవత్సరం శిక్షణకు అయ్యే లక్ష 10 వేల రూపాయల ఫీజును ఎడ్యుకేషనల్ లోన్ ద్వారా చెల్లించే వెసులుబాటు హెచ్‌సీఎల్ కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో జాయిన్ కావడానికి హెచ్.సి.ఎల్ కంపెనీ ఈ నెల 16 న సెలక్షన్ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు. . ఆసక్తి గల అభ్యర్థులు వెబ్సైట్ లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకొని ఈ నెల 16న స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలలో జరిగే శిక్షణకు హాజరు కావలసినదిగా కలెక్టర్ సూచించారు. వివరాలకు 94935 53821, 8074065803 నెంబర్లను సంప్రదించాలన్నారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పేర్కొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి









నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రతి ఒక్కరికి కంటి సమస్యల నుంచి దూరం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భాష బోయిన ప్రభావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దృష్టి దోష నివారణ ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలను అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి వారి సమస్యలను పరిష్కరించనున్నట్టు వారు తెలిపారు నిరుపేద ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత బాగా లేక ముందుకు రాకపోవడంతో వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు అలాంటి వారి కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎంజాల విట్టల్ రెడ్డి నాయకులు పురం రవి ముదిరాజ్ గ్రామ ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్ లక్ష్మారెడ్డి రంగయ్యపల్లి ఉపసర్పంచ్ నవీన్ నాయకులు వెంకటేష్ భాను ముదిరాజ్‌లు, నాయకులు మహిళలు పాల్గొన్నారు

రావెల్లి గ్రామంలో కంటి వెలుగు

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్టు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి సమస్యల నుంచి దూరంగా ఉండాలని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి సూచించారు మంగళవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రావెల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య దుర్గా రెడ్డితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మున్సిపల్ గ్రామపంచాయతీ మారుమూల గ్రామాలను సైతం నిపుణులైన కంటి వైద్యులను వారి చెంతకి పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పరీక్షల అనంతరం వారికి అవసరమైన శస్త్ర చికిత్సలతో పాటు ఉచితంగా మందులను అందజేసి అద్దాలను అందజేసి ఇంటి వద్దకు చేరుస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది శ్రీనివాస్ అంజయ్య యాదవ్ దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి వైద్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కండ్ల అద్దాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కొసిరెడ్డి మాణిక్య రెడ్డి, హవేలీ ఘనపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీరామ్, పీఏసియస్ చైర్మన్ శ్రీహరి, నాయకులు జయరాం, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేగుంట ఉమ్మడి మండలం పోతన్ పల్లి సర్పంచ్ సంతోషా సిద్ధ రెడ్డి అన్నారు. పోతాన్‌పల్లి గ్రామంలో మంగళవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు, వైద్య సేవలు అందించేందుకు, ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వమే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు మందులను అందజేస్తుందరన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, వైద్య సిబ్బంది, చందాయిపేట ఏఎస్ఎం అనురాధ, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె 24 రోజులకు చేరుకుంది. తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని వివోఏలు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించాలని 24వ రోజు సందర్భంగా మనోహరాబాద్ మండలం లోని రామయపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని మండలంలోని సమ్మె నిర్వహిస్తున్నా ఐకేపీ వివోఏ లు అడ్డుకున్నారు. ప్రభుత్వం ఐకెపి వివోఏ వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఐకేపీ వివోఏ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఏపియంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఐకేపీ వివోఏ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు గ్రూప్ సమావేశాలు ఆపాలని రామయపల్లిలో ఉన్న గ్రూప్ సభ్యులకు తెలియజేయడానికి వెళ్ళగా అక్కడ ఉన్న సిసి, ఐకేపీ ఏ పియం ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా ఏపియం ఇష్టం వచ్చినట్లు ఐకేపీ వివోఏను బూతుమాటలు తిడుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడిప మాటలను వెనక్కి తీసుకొని, వెంటనే ఐకేపీ వివోఏ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆసిఫ్. ఐకెపి వివోఏలు మంజుల.దీప, అనురాధ, నవనిత, కల్పన , లక్ష్మి. హేమలత, సుధారాణి, మమత, అనిత, కవిత, వాణి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన కాల్వ పనులు

బిల్లులు రాలేదంటున్న కాంట్రాక్టర్

నవ తెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వేలకోట్ల రూపాయలతో మల్లన్న సాగర్ కాల్వపనులను చేపట్టడం జరిగింది. వాటి ద్వారా నిజాంపేట మండలంలోని చెరువులను నింపాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నది. ప్రభుత్వం ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నప్పటికీ, కొంతమంది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో దాదాపు మూడు సంవత్సరాల నుంచి కాల్వ పనులు చేపట్టినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడమేమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎండా కాలంలో మండలంలోని అన్ని చెరువులను నింపుతామని పదేపదే చెబుతున్నప్పటికీ చెరువులను ఎలా నింపుతారంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల పొలాల వద్దకు వెళదామంటే దారి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. రోడ్లను తవ్వి బ్రిడ్జిలు కడుతున్నారని . ఇప్పటికీ బ్రిడ్జిలు పూర్తి కాకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మల్లన్న సాగరు కాల్వ పనులు బంద్ చేసి దాదాపు 5 నెలలు అవుతుందన్నారు. కాల్వ పనులు పట్టించుకునే నాథుడే కరువయ్యాడంటూ గ్రామస్తులు పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్లను వివరణ కోరగా ఇప్పటివరకు పనిచేసిన బిల్లులు రావడం లేదని అందుకే పనులు ఆగిపోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నార్లాపూర్‌లోని మల్లన్న సాగర్ కాల్వపనులను మొదలు పెట్టేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

క్రమబద్ధీకరణ జీవోను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-నర్సాపూర్



జి.ఓ. 59 క్రింద క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు డబ్బులు చెల్లించిన వెంటనే క్రమబద్ధీకరణ చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు. మంగళవారం నర్సాపూర్ ఆర్.డి.ఓ. కార్యాలయంలో నర్సాపూర్, మనోహరాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులతో మాట్లాడుతూ జి.ఓ. 59 క్రింద క్రమబద్ధీకరణకు డిమాండ్ నోటీసులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే డబ్బులు చెల్లించాలని సూచించారు. డబ్బులు చెల్లించిన లబ్ధిదారులకు నివాస భవనాలను రిజిస్ట్రేషన్ చేస్తామని, తద్వారా పూర్తి హక్కులు పొందగలుగుతారన్నారు. అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం ఈ నెల చివరి వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న వెంకటేశ్వరా రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నుంచి వస్తున్న ధాన్యాన్ని వెంటనే ఖాళీ చేసుకోవాలని ట్రాక్ షీట్ ఇవ్వాలని, ఎలాంటి కోతలు పెట్టవద్దని రైస్ మిల్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సాయి రామ్, తహశీల్దార్ ఆంజనేయులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

11న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి





బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ క్యాశం వెంకటేశం

నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డిలో ఈ నెల 11వ తేదిన నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ క్యాశం వెంకటేశం అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. క్యాశం వెంకటేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రంలో ఉద్యోగాలు ఎవరికి లభించక నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసి టిఎస్పిఎస్ పేపర్ లీకేజ్‌లకు పాల్పడి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం కలిగించిందన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని లేదా మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు భరోసా కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు మద్దతుగా ఈనెల 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరుద్యోగ మార్చ్ లో నిరుద్యోగులు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా మోర్చా నాయకురాలు విజయలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ,రాష్ట్ర నాయకులు గోపి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ ,నాయకులు రఘువీరారెడ్డి , కౌన్సిలర్‌లు బుచ్చేష్ యాదవ్, లతా రమేష్ యాదవ్,, ఎరుకల యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బాలరాజ్, నాగరాజ్ పాల్గొన్నారు

నిరుద్యోగ మార్చ్ ర్యాలీ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మే 11వ తేదీన సంగారెడ్డిలో తలపెట్టిన నిరుద్యోగ మార్చ్ ర్యాలీ గోడ పత్రికను మంగళవారం బీజేపీ నాయకులు పాత ఎస్బిఐ బ్యాంకు వద్ద విడుదల చేశారు. మండల అధ్యక్షులు భూపాల్, దుబ్బాక కో కన్వీనర్ గోవింద్ కృష్ణ మాట్లాడుతూ 11వ తేదీన సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ ర్యాలీ ఐబి గెస్ట్ హౌస్ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు నిరుద్యోగులతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీరేవరకు ఉద్యమం ఆగదని, నిరుద్యోగులు అందరూ భారీ ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి హరి శంకర్, మాజీ ఎంపీపీ కర్ణం పాండు, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

బర్దిపూర్ దత్తాశ్రమ పీఠాధిపతి శ్రీ గిరి మహారాజు



నవతెలంగాణ-నర్సాపూర్ : ప్రముఖ హెూమియోపతి దండెపు బస్వానందం కీర్తిశేషులు అయిన తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసి ఆలయాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని బర్దిపూర్ దత్తాశ్రమ పీఠాధిపతి శ్రీ గిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త ప్రముఖ హెూమియోపతి డాక్టర్ దండేపు బస్వా నందం ఆధ్వర్యంలో రుస్తుంపేటలోని బస్వా నంద ఆశ్రమంలో ఆయన తల్లిదండ్రులకు ఆలయాన్ని నిర్మించి వారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. శ్రీ గిరి మహారాజ్ చేతుల మీదుగా బస్వానందం తల్లిదండ్రులు దండేపు ఈశ్వరయ్య పెంటమ్మల విగ్రహాలను ఆవిష్కరించారు. అంతేగాక ఈ ఆశ్రమంలో సంతాన నాగదేవత పోచమ్మ ఆలయాల ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాన నాగదేవతకు పోచమ్మ దేవతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బరిదిపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గిరి మహారాజ్, శ్రీ రంజోల్ రాజయోగి రాజయ్య స్వామిలు మాట్లాడుతూ డాక్టర్ బస్వానందం ఆధ్వర్యంలో బస్వానందం ఆశ్రమంలో సంతాన నాగదేవత పోచమ్మ దేవతల ఐదో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ విగ్రహాల ప్రతిష్ట భక్తి శ్రద్దలతో నియమనిష్టలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

మల్లారం శుద్ధి కేంద్రంలో సాంకేతిక లోపం

రెండు రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-నార్సింగి : మల్లారం నీటి శుద్ధి కేంద్రంలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలో నీటి పంపింగ్ నిలిపివేయడం జరిగిందని అధికారులు తెలిపారు. పునరుద్ధరణకు మూడు రోజుల సమయం పడుతుందని, అందువలన రెండు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా చేయడం నిలిపి వేయడం జరిగిందన్నారు. కావున ప్రజా ప్రతినిధులు ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

పంట దిగుబడి అంచనా

నవతెలంగాణ-మెదక్ రూరల్



రైతులు పండించిన వరి పొలాలలో పంట కోత ప్రయోగం నిర్వహించడం ద్వారా పంట దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని జిల్లా ప్రణాళిక అధికారి మహమ్మద్ ఖాసిం అన్నారు. మంగళవారం మెదక్ మండలంలోని రాయిన్ పల్లిలోని 289/2 సర్వేనెంబర్‌లో గల ఈశ్వర్ అనే రైతు పొలంలో వరి కోత ప్రయోగించగా 7. 910 కిలోల ధాన్యం రావడం జరిగిందన్నారు. పంటకోత ప్రయోగాల ఆధారంగా జిల్లా, రాష్ట్ర దిగుబడులను అంచనా వేస్తారని ఖాసీం తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ ఉప గణాంకాల అధికారి వెంకటేశం, మండల గణాంకాల అధికారి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఎస్పీదే అధికారం



నవతెలంగాణ-గజ్వేల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి వస్తుందని బీఎస్పీ గజ్వేల్ ఇంచార్జి నరేష్, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ అన్నారు. మంగళవారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనులు ఏకమవుతున్నారని దొరల గడీల పాలనను ఇంటికి పంపిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. గడీల పాలన నుంచి బహుజనులను కాపాడుకోవాలని వారు పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన తెలంగాణ భరోసా సభకు హాజరైన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాట్లాడుతూ తెలంగాణలో బీఎస్పీకి అధికారం ఇస్తే బహుజనులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని భరోసా ఇచ్చారని వారు గుర్తు చేశారు. బహుజనులు రాజాధికారాన్ని సాధించాలని గట్టి పట్టుదలతో ఉన్నారని మాయావతి సూచనలు సలాలు పాటిస్తూ ముందుకు వెళ్దామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా టవర్ ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

18వ వార్డులో గల నీలిమ గార్డెన్ వద్ద జనావాసాల మధ్య జియో టవర్ రాత్రికి రాత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత జియో టవర్ యజమానులకు ఫోన్ చేసి అడగ్గా ఎటువంటి పర్మిషన్ లేదని తెలిపారని, మున్సిపల్ కమిషనర్‌కు కూడా ఫోన్ చేయగా అనుమతులు లేవని చెప్పారని, అనుమతులు లేకుండా టవర్ ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక కౌన్సిలర్ అడ్డగట్ల అంజి, టీఆర్ఎస్ నాయకులు శేఖర్ అధికారులను కోరారు. పట్టణంలో అనేక టవర్లు అనుమతులు లేకుండానే ఉన్నాయని, తాము కూడా తర్వాత అనుమతులు తీసుకుంటామని, జియో వారు పొంతనలేని సమాధానం చెబుతున్నారన్నారు. వార్డులో ఎన్ని లేవు, అందులో ఇదొకటి ఏం చేస్తారో చేసుకోండి అని దురుసుగా సమాధానం చెబుతున్నారని, సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే ఇట్టి టవర్‌ను నిలుపుదల చేసి వార్డు ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలికలదే హవా









- ఇంటర్ ఫలితాలలో 60 శాతం మంది ఉత్తీర్ణత
- రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా 11వ స్థానం

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ ఫలితాలలో సిద్దిపేట జిల్లాలో 60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలే తమ సత్తా చాటారు. జిల్లాలో 45 శాతం మంది బాలురు ఉత్తీర్ణత కాగా, 67 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత సాధించి తమ హవా కొనసాగించారు. జిల్లాలో మొదటి, ద్వితీయ సంవత్సరం కలుపుకొని 20448 మంది పరీక్షలు రాయగా 12281 మంది ఉత్తీర్ణతతో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ఫలితాలలో 11వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 8145 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4315 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 52 శాతం ఉత్తీర్ణతతో ఉన్నారు. ఇందులో బాలికలు 2766 మంది ఉత్తీర్ణతతో 61 శాతం కాగా, బాలురు 1549 మంది ఉత్తీర్ణులతో 42 శాతంతో ఉన్నారు. ఒకేషనల్ విభాగంలో 3021 మంది పరీక్షలు రాయగా 1342 అన్ని ఉత్తీర్ణతతో 44 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో కూడా బాలికలు 849 మంది, బాలురు 493 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో జనరల్ విభాగం లో 7703 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5045 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 65 శాతం ఉత్తీర్ణతతో నిలిచారు. బాలికలు 72 శాతం, బాలురు 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 2891 మంది పరీక్షలు రాయగా 1579 ఉత్తీర్ణతతో 54 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కూడా బాలికలు 73 శాతం, బాలురు 41 శాతంతో ఉత్తీర్ణత సాధించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని మాస్టర్ మైండ్స్ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఆయేషా సిద్దిఖా, తహూరా తహ్రీమ్ ఎంపీసీ విభాగంలో 467/470, శారదా ప్రసాద్ బైపిసి విభాగంలో 424/440, రబియా తబస్సుమ్ సీఈసీ విభాగంలో 483/500 రాష్ట్రస్థాయి మార్కులను సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎస్ సాహితీ ఎంపీ సీ భాగంలో 990/1000, జి మానస బైపీసీ విభాగంలో 967/1000, కె రచన ఎం ఈ సి విభాగంలో 963/1000, సంధ్య సీఈసీ విభాగంలో 954/1000 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం టపాసులను కలిసి , స్వీట్లు పంచుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విజయ్, డైరెక్టర్లు మల్లారెడ్డి విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ ఫలితాలలో ప్రతిభ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీటీ భాగంలో తన్మయి 465/470, తమన్నా మహావిషి బైపిసి విభాగంలో 436/440, ఎంఈసి విభాగంలో ఇర్ఫాన్ 478/500, సీఈసీ విభాగంలో ఫిరదౌస్ 487/500, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో లీలా కావేరి 988/1000, నికిత బైపిసి విభాగంలో 991/1000 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీ ట్లు పంచుకున్నారు. అధ్యాపకుల కృషి, విద్యార్థుల కష్ట ఫలితంగా ఈ మార్కులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు.

నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పలితాల్లో మండలంలోని ఆదర్శ విద్యాలయ విద్యార్థులు మంగళవారం ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బీపీసీ, సీఈసీ ద్వితీయ సంవత్సర పరీక్ష పలితాల్లో అత్యుత్తమ పలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ఆదర్శ విద్యార్థులు సత్తా చాటారు. టీ.మనోహర్ (ఎంపీసీ)985, బీ.దివ్య(బీపీసీ) 968, మౌనిక(సీఈసీ) 852 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పలితాలు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీ.స్నేహ(ఎంపీసీ)944, టీ.వర్షిత(ఒకేషనల్)910 మార్కులు సాధించారు.ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానచార్యులు హిమ భిందు,హర్జీత్ కౌర్,బోధన సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జిల్లా విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్ సూచనలతో అధ్యాపకులు బాగా పని చేశారు. విద్యార్థులు బాగా కష్టపడి చదవారు. రాష్ట్రంలో సిద్దిపేట 11వ స్థానంలో నిలిచింది. విద్యార్థులందరికీ, ఉపాధ్యాయులందరికీ అభినందనలు.



సూర్యప్రకాష్, డీఐఈఓ

నవతెలంగాణ-సిద్దిపేట

మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన మా పవిత్ర కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రిషిత 462 /470 , బైపీసీ విభాగంలో ప్రవళిక 434 /440, సీ ఈ సీ విభాగంలో మనూష 441 /500 మార్కులను సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ప్రేమ్ కిరణ్ 982/1000, బైపిసి విభాగంలో అజయ్ 981/1000, సిఈసి విభాగంలో అభినయ 937/1000 మార్కులను సాధించారు. కళాశాల వద్ద విద్యార్థులు టపాసులు కాల్చి, స్వీట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ ఫలితాలలో గురుకృప జూనియర్ కళాశాల విద్యార్థులు అమ్యుత్తమ ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం పట్ల కళాశాల మేనేజ్ మెంట్, ఆధ్యాపకులు హర్యం వ్యక్తంచేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో వర్షిని 991 /1000, ప్రసన్న 987 /1000, బైపీసీ విభాగంలో సిమ్రాన్ 979 /1000, మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసి విభాగంలో కీర్తి రెడ్డి 467 /470, అద్వైత హస్ రెడ్డి 465 /470, బైపిసిబి భాగంలో జూ వేరియా నిషత్ 433/440, సీ ఈ సీ విభాగంలో శరణ్య 466/500 మార్కులు సాధించారు. పక్క ప్రణాళిక , నిరంతర శ్రమతోనే ఈ ఫలితాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు.

నవతెలంగాణ-తొగుట

ప్రథమ సంవత్సరం 98, ద్వితీయ సంవత్సరం 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని గన్న బాలకిషన్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు మెరుగైన ఫలి తాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల రాంపూర్ తొగుట లో ప్రతి సంవత్సరం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు.2022-2023 సంవత్సరం ప్రథమ సంవత్సరం 105 మంది విద్యార్థులకు గాను 5 గురు విద్యార్థులు అప్సెంట్ అయ్యారని 100 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 98 మంది విద్యార్థులు 97% ఉతీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 105 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు అప్సెంట్ అయ్యారని 103 మంది పరీక్షలు పరీక్షలు రాశారని అందరు వసాయ్యారని 100% ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణంలోని వికాస్ ఒకేషనల్ కళాశాల ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండియర్ లో ఎం పి హెచ్ లో గొడుగు పూజిత,కనుముల్ల లావణ్య కు 1000 /951 ,ఇ టి లో భూక్య రాజేశ్వరి 1000/870, వడ్డేపల్లి నవీన్ 1000/860 సాధించారు. ప్రథమ సంవత్సరం లో ఎంపీహెచ్డబ్ల్యూ లో గికూరు రేణుక 500/452, వోద్దిరాల ఆశ 500/453 , ఎం ఎల్ టి లో ముంజ రాజీవ్ 500/443, ఈటి నందు ముజఫర్ హుస్సేన్ 500/455, లావుడియా స్వామి 500/436, కాశి వేణి పూజ 500/455 ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ మడ్డి స్వప్న , ప్రిన్సిపల్ బండి వరుణ తెలిపారు. వికాస్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్త చేశారు. మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 59.54, సెకండ్ ఇయర్ లో 69.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో మంద అఖిల్ రెడ్డి 978, బైపిసి సెకండియర్ ముద్ర కోల జనవి 940, సిఇసి సెకండియర్ లో పోలవేణి కావ్య శ్రీ 874 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపల్ అన్నపూర్ణ తెలిపారు.

నవతెలంగాణ-గజ్వేల్

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటింది. ద్వితీయ సంవత్సరంలో కె. అఖిల (981) సి ఎస్‌బి. స్వప్న (960) (ఎం ఎల్ టి),. జయంతి (959) (పీహెచ్డీ),మెహరాజ్ (957) (ఈటి) నిఖిత (957)(శివాజీ (873) (ఏసిపి,)బి. అజయ్ (855)(ఏ అండ్ టీ) ప్రథమ సంవత్సరంలో హనుమంతు (466)శ్రావణి (466) పూజ (463). కుమార్ (462)శ్రీహిత (457)వంశీ (444) ఉత్తమ ఫలితాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ గారు, ప్రిన్సిపల్ చౌదరి అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

నవతెలంగాణ-నంగునూరు

ఇంటర్ పరీక్షల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు



నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 180 మంది పరీక్షలకు హాజరు కాగా 172 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 138 మంది పరీక్షకు హాజరు కాగా 126 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 91శాతం, సెకండ్ ఇయర్ లో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ పలితాలలో వొకేషనల్ విభాగంలో ప్రతిమ ఒకేషనల్ జూనియర్ కశాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎం పి హెచ్ డబ్ల్యులో వైష్ణవి 947 /1000, ఎం ఎల్ టి విభాగంలో ఆకాష్ 929/1000, ఈటి విభాగంలో రాజశేఖర్ రెడ్డి 710/1000, ప్రథమ సంవత్సర ఫలితాలలో శ్యామల ఎం పి హెచ్ డబ్ల్యూ విభాగంలో 470/500, నౌశిన్ 460/500, ఈ టి విభాగంలో సంతోష్ 448/500, ఎంఎల్ టి విభాగంలో కార్తీక్ 414/500 మార్కులను సాధించారు. అధ్యాపకుల పక్కా ప్రణాళిక, విద్యార్థుల కృషి ఫలితంగా మంచి మార్కులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్పులు సాధించారు. మంగళవారం ఇంటర్ ఫలితాల్లో రావడంతో విద్యార్థులు నైపుణ్యం సాధించినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఇందులో భాగంగా ధనుష్ ఎంపీసీలో 957/1000 సాధించారు. హాంకర్ సెకండ్ ఇయర్ లో 934/1000 మార్కులు సాధించారు. హర్షవర్ధన్ 956/1000, శ్రీకాంత్ 836/1000 మార్కులు సాధించారు.

నవతెలంగాణ-జగదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పలితాల్లో జగదేవపూర్ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల కేంద్రంలో గల మోడల్ కళాశాల విద్యార్థులు కే. భవాని ఎంపిసి 966/1000, ఎమ్ఈసిజి. సృజన 957/1000,సంధ్య బిపిసి 956/1000 మార్కులు సాధించారు. మీదటి సంవత్సరం రమాదేవి సీఈసీ లో 400/500 మార్కులతో మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ జూనిర్ కళాశాలలో ఎస్. కే. హసీనా బిపిసి 948/1000 తో కళాశాలలో మొదటి స్థానంలో నిలవగా బిపిసి లో 937/1000 మార్కులతో అనూష రెండో స్థానంలో నిలిచింది.ద్వితీయ సంవత్సరం 85 శాతం మరియు మీదటి సంవత్సరం 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మండలం లో హెూలీ క్రాస్ ప్రైవేట్ కళాశాలలో పి. వాణి బిపిసి లో 982/1000 మార్కులతో కళాశాలలో మీదటి స్థానంలో నిలిచింది. మొత్తంగా మండలంలో ద్వితీయ సంవత్సరం లో మండల స్థాయిలో మోడల్ కళాశాల విద్యార్థి భవాని 966/1000 మార్కులు సాధించింది. ప్రైవేట్ లో పి. వాణి బిపిసి లో 982/1000 మొదటి స్థానంలో లిచింది. మోడల్ కళశాలలో మొదటి ,ద్వితీయ, తృతీయ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థిలకు జ్ఞాపికను అందించి అభినందించారు.

నవ తెలంగాణ-సిద్దిపేట

మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు.

సి ఎస్ విభాగంలో సుష్మ 473, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో సుస్మిత 467, నమిత ఎం ఎల్ టి విభాగంలో 466, సురేష్ ఈటీ విభాగంలో 412, వినయ్ ఎల్ ఎం అండ్ డిటి విభాగంలో 395, ద్వితీయ సంవత్సర ఫలితాలలో వైష్ణవి ఎంఎల్ టి విభాగంలో 963, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో అనిత 959, ఈటి విభాగంలో ప్రణయ్ 925, లక్ష్మీ ప్రసన్న సి ఎస్ విభాగంలో 917 మార్కులు సాధించారు. అత్యధిక ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు , కళాశాల అధ్యాపక బృందానికి ప్రత్యేకమైన అభినందనలు కళాశాల యాజమాన్యం తెలిపారు.

మే చివర వరకు మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్.





నవతెలంగాణ-కొండపాక

మే నెల చివరి వరకు మన ఊరు మన బడి పథకంలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో సిద్దిపేట నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకంలో కేటాయించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎమ్ సి చైర్మన్ లు , ఎంఈవో, ఎంపిడిఒ, ఎంపిఒ, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డిఈ, ఎఈ నిర్మాణ ఏజెన్సీ, సర్పంచ్‌లు అందరితో పాలనాధికారి మండలాల్లో పాఠశాలల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలనాధికారి మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జిల్లాలో మన ఊరు మన బడి పథక పాఠశాల పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదే లక్ష్యంతో అధికారులు అందరు త్వరగా వేగంగా చేయాలని సూచించారు. మన ఊరు మన బడి పథకంలో ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ రిపేర్లు,తో పాటు ఈజీఎస్ పనులు టాయిలెట్లు, కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, డైనింగ్ హల్, అదనపు తరగతి గదులు ఇతర పనులు ఉన్నాయి. చిన్నకోడూరు, నంగునూరు మండలంలో ఈ పథక పనులను త్వరగా పూర్తి చేసెందుకు పంచాయతీ రాజ్ ఈఈ, డీఈలు పర్యవేక్షణ చేసి వేగంగా పూర్తి చేసెందుకు తగు సూచనలు చేయాలన్నారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మళ్లీ సమావేశం లోపు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ చంద్రమోహన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, సిద్దిపేట మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడికి రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి

- తహశీల్దార్‌కు డీఎస్పీ నాయకుల వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి పౌరునికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తహశీల్దార్ ఉన్నిసా బేగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు సదన్ మహారాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశ పౌరులందరికీ ఉచితంగా ప్రభుత్వాలే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమని, అలాంటి గ్రంథం పట్ల నూటికి 90% ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమై పోతుందన్నారు. ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అదోగతి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భిక్షు, ఎల్లన్న, ప్రవీణ్, సతీష్, రితేష్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామ శివారులో గల మల్లి శేరి కుంటలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు కుంటలో మృతదేహం తెలియాడడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ తమ సిబ్బందితో వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని వయస్సు 30 నుంచి 35 సంవత్సరాలు కలిగి, 5 అడుగుల ఎత్తు ఉండి, చామచాయ రంగు నలుపు షార్ట్ నలుపుచుక్క వేసుకొని ఉన్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌కుగాని, 100 లేదా కుకునూరు పల్లి ఎస్ఐ మొబైల్ నెంబర్-8712667345కు సమాచారం అందించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది భాస్కర్, రాజు, తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం





నవతెలంగాణ-మర్కుక్

సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకం ప్రవేశ పట్టిందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాతూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అరుణ నర్సింలు, డా. అశాజ్యోతి, వైద్య సిబ్బందితో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం, మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. 40 ఏండ్ల వయస్సు పైబడిన చాలా మందికి దగ్గర చూపు కనిపించడం లేదని శిబిరానికి వస్తున్నారని, ఇలాంటి వారికి తక్షణమే రీడింగ్ గ్లాసెస్ అందజేస్తున్నారన్నారు. కంటి సమస్యలతో వస్తున్న చాలా మందికి చుక్కల మందులతో పాటు విటమిన్ ఏ, డీ, బీకాంప్లెక్స్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం ఉపసర్పంచ్ నాగమణి రామచంద్రం, డీఈవో గణేష్, అంగన్‌వాడీ చంద్రకళ, ఎఎన్ ఎం.సుగుణ, ఆశావర్కర్ మహేశ్వరి, నాయకులు కుమార్ కైలాష్, రమేష్, తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట

లింగాపూర్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు ప్రారంభమవుతుందని వైద్య అధికారి డాక్టర్ రాధ కిషన్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎల్. బంజేరు పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ముగిసిందన్నారు. బుధవారం నుంచి లింగాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు. 10,11,12,15,16 తేదీలలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అందరి కళ్లలో వెలుగు నింపడానికి కంటి వెలుగు



నవతెలంగాణ-కొండపాక

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరి కళ్లల్లో వెలుగు నింపడానికే కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని మాజీ జెడ్పిటిసి తూము అంజిరెడ్డి అన్నారు మంగళవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, వీఆర్ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, సామాజికవేత్త పోల్కంపల్లి నరేందర్, కుకునూరు పల్లి ఉపసర్పంచ్ జనగామ బాలా గౌడ్, నాయకులు కోల రవీందర్, తూము శ్రీకాంత్, వార్డు సభ్యులు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశారు

నోముల మహేందర్ గుప్త ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ అంగడిపేట్ హనుమాన్ దేవాలయంలో మంగళవారం స్థానిక ఆర్య వైశ్య నాయకులు నోముల మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాదాపు రెండు వందల మందికి పులిహోరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ హనుమాన్ ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని అన్నదానం మహా దానమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి పంతులు, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, నాయకులు కైలాస ప్రభాకర్, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, శ్రీనివాస్, నాగేంద్రం, దూబకుంట లచ్చులు, కోల్గుర్ యాదగిరి, ఆదిములం రవి, గందే సంతోష్, ఉమేష్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేసియా అందజేత



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని దీపాయం పల్లి గ్రామానికి చెందిన మస్కూర్ చంద్రం గత సంవత్సరం సెప్టెంబర్ 25న తన వ్యవసాయ పొలం వద్ద మృతి చెందాడు. ఇందుప్రియాల్ గ్రామాలకు చెందిన చాకలి ప్రవీణ్ గ్రామంలోని విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. శాఖ ద్వారా అందించే ఐదు లక్షల నష్టపరిహారం చెక్కులను వడ్డేపల్లి పరిధిలోని వీరభద్ర రైస్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మస్కురి చంద్రం భార్య మస్కురి లలితకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు. గజ్వేల్ ఏడీ కార్యాలయంలో చాకలి ప్రవీణ్ భార్య భవానీ కి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్ప దయాకర్, బీజీపీ మండల ఉపాధ్యక్షులు గడ్డమీడి స్వామి ఉన్నారు.


ఘనంగా పోతారాం(జే) గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామంలో బొడ్రాయి పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి, భూలక్ష్మి,మహాలక్ష్మి, కనకదుర్గ దేవత, నాభిశీల ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ , సర్పంచ్ కరివేద ప్రమీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యమంగా, అక్కన్నపేట మండల అధ్యక్షులు పెసరి సాంబరాజు, బీఆర్ఎస్ అక్కన్నపేట వర్కింగ్ ప్రెసిడెంట్ కరివేద నరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల ఐలయ్య, సర్పంచ్ గద్దల రమేష్, ధర్మారం సర్పంచ్ కుశలత మధుకర్ రెడ్డి, యూత్ నాయకులు సంపత్, శ్యామ్, రజనీకాంత్, చిర్రం తిరుపతి, చీక తిరుపతి, బొడ్రాయి నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు ప్రసాద భిక్ష



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలంలోని నల్లవాగు హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దంపతులు అనంతరం హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్న ప్రసాదం భిక్షా పెట్టారు. కార్యక్రమంలో పాల్గొని స్వాములకు వడ్డించి కండ్లకోయలోని శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ఆలయంలో ప్రత్యేకమైన పూజలు చేయించిన హనుమాన్ డాలర్ ప్రతిమను దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్క హనుమాన్ స్వామికి , స్వాములకు ఇచ్చిన వంటేరు ప్రతాప్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

- సీపీఐ (ఎం) డిమాండ్

నవతెలంగాణ-కొండపాక

ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం మంజూరు చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట రూరల్ మండల కార్యదర్శి మామిడాల కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం ద్వారా సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎంపిక చేయకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. వెంటనే లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరు చేసి, ఎటువంటి షరతులు లేకుండా రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల



స్థలాలు ఇండ్లు ఇవ్వని పక్షంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం)నాయకులు చెప్యాలా సంతోష్, ఎల్లవ్వ లబ్ధిదారులుశ్రీలత, సుమతి, జ్యోతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- అజ్జు యాదవ్

నవతెలంగాణ-చిన్నకోడూరు

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొల్లపల్లి చిన్న కిష్టయ్య గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. రాజీవ్ గాంధీ ప్రమాద భీమా ద్వారా ఆర్థిక భరోసా రూ.2లక్షల చెక్కును యువజన కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్ మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పునాది కార్యకర్త. పార్టీ జెండాను, ఎజెండాను భుజాలపై మోస్తూ, జనం గుండెల్లో నిలిపేవాడు కార్యకర్త అలాంటి కార్యకర్తకు కష్టం వస్తే కన్న తల్లిలా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశ పెట్టి అండగా ఉండేందుకు రూ.2 లక్షల బీమా కల్పిస్తున్నారన్నారు.



హనుమాన్ దీక్ష దారులకు అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు రామాలయం వద్ద మంగళవా రం హనుమాన్ స్వాములకు నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్ అన్నప్రసాదం (భిక్ష) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సనాధుల బాల పోచయ్య, పొలసాని యాదగిరి, భగవాన్ రెడ్డి, చెలికాని యాదగిరి, ఆవుల పర్శరాములు కల్లూరి నర్సింలు, చింతల రాజు పాల్గొన్నారు

ఐకేపీ వివోఏ కనీస వేతనాలు చేయాలి

- ఏపిఎంకు సమ్మె నోటీస్

నవతెలంగాణ-ములుగు

ఐకెపి వివోఏలకు కనీస వేతన అమలు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో ఏపీఎంకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న ఐకేపీ వివోఏలకు కేవలం రూ.3900 రూపాయలు వేతనాలు అందజేస్తూ వి ఎల్ ఆర్, అభయ హస్తం, డ్వాక్రా గ్రూపులకు లోన్లు ఇప్పించడం, కట్టించడం, వడ్ల కొనుగోలు కంటి వెలుగు నర్సరీలు ప్రజల చేత మొక్కలు నాటించడం తదితర ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో జరిగే విధంగా చేయించడం జరుగుతుందన్నారు పెరుగుతున్న గృహావసర ఖర్చులు విద్య వైద్యం రోజువారి అవసరాలు పెరిగిన వేతనాలు



మాత్రం పెంచడం లేదన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, వివోఎలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఐడి కార్డులు ఇవ్వాలని ప్రతినెల జీతాలను వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం కోసం సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఎల్ల స్వామి రాములు సరిత మౌనిక లత రాజు బిక్షపతి సీఐటీయూ నాయకులు రంగారెడ్డి చారీ పాల్గొన్నారు

రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-చేర్యాల: చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేయాలని చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్నప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల ప్రకటన రావడం లేదని చేర్యాల రెవిన్యూ సాధన కమిటీ నాయకులు అన్నారు. సాధారణ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో త్వరలోనే చేర్యాల డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి జేఏసీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సాధన సమితి నాయకులు తెలిపారు.

ఘనంగా నీలకంఠేశ్వర ఆలయ 32వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ గౌరీ నీలకంటేశ్వర ఆలయ 32వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టామని నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం గణపతి పూజతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు గురువారం జరిగే గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ముగుస్తుందన్నారు. వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజున సుప్రభాత సేవ గణపతి పూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. బుధవారం గణపతి పూజ నవగ్రహ పూజ నందీశ్వర పూజ గౌరీ పూజ అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గురువారం గౌరీ నీలకంఠేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ



వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే గురువారం ఎస్.ఎస్.సి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నీలకంఠ సమాజా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ సమాజం నాయకులు లోకా లక్ష్మీరాజ్యం, సురేష్, కడవెరుగు రాజు, శ్రీనివాస్, సతీష్, ఆలయ కమిటీ పూజారులు, నీలకంఠ సమాజా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ -కొండపాక

మండల పరిధిలోని విశ్వనాథపల్లి రవీంద్ర నగర్ దమ్మక్కపల్లి గిరాయిపల్లి గ్రామాలలో కొండపాక ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య స్థానిక సర్పంచులతో కలిసి మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబాగౌడ్, సర్పంచులు వాసవి, లింగారావు, నీల మల్లేశం, కసాపురం సంజీవరెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, కొమురయ్య నాయకులు కోడల మల్లేశం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలి

- పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ నాయకుల సంఘీభావం

నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మల్టీ పర్పస్ విధానాన్ని తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సీపీఐ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్మికు లను క్రమబద్ధీకరణ చేసి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని రూపేశ్ సూచించారు. ధర్మారెడ్డి ,శ్రావణ్, మహేశ్ తదితరులు హజరయ్యారు.

బీజేపీ నాయకుల సంఘీభావం

గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని బీజేపీ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను



ప్రభుత్వం తాత్సారం చేయకుండా పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లాధ్యక్షుడు కొలిపాక రాజు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అంటే రెడ్డిసేనా?



- పైసలు ఉన్నోళ్లే పార్టీలో ఉండాలా?
- పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదా?
- ఏడుగురు మండల అధ్యక్షులను తొలగించాలి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కాంగ్రెస్‌లో ముసలం రాజుకుంది. సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు లేదని కాంగ్రెస్ ఎస్టి నాయకులు గుగులోతు రాంబాబు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుంచి అక్కన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుతూ వచ్చాం. కానీ ప్రస్తుతం సీనియర్ నాయకులకు గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. కనీసం ఎలాంటి ప్రోగ్రాంలు జరిగినా అధినాయకులు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కన్నపేట మండలం అంటే ఎస్టీల ప్రాబల్యం ఉన్న మండలం, ఎస్టీలు ఓట్లకు తప్ప రాజకీయాలకు పనికిరారా అని ప్రశ్నించారు. ఏండ్ల తరబడి పార్టీని అంటిపెట్టుకొని ఉన్న మాకు కనీసం ఆదరించడం లేదని, కేవలం రెడ్డి నాయకులు ఉంటే పార్టీకి సరిపోతదా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం ఉన్న 7మండలాల అధ్యక్షులను తొలగించి కొత్త మండల అధ్యక్షులను పెట్టాలని, అన్ని వర్గాలను కలుపుకొని పోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ అధినాయకత్వానికి విన్నవించారు.

నేటినుంచి రేబర్తిలో బొడ్రాయి పండుగ

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో బుధవారం నుంచి బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేబర్తి గ్రామంలో బొడ్రాయి పండుగ మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు అదేవిధంగా ఈనెల 13న దుర్గమ్మకు బోనాలు దుర్గమ్మ పండుగ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు

ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

- అక్కన్నపేట్ సీపీఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్



నవతెలంగాణ-అక్కన్నపేట

ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి, గద్దనెక్కిన తర్వాత అమలు చేయడం మరిచాయని, ఆ హామీలను నెరవేర్చే వరకు సీపీఐ ఉద్యమిస్తుందని అక్కన్నపేట్ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్ అన్నారు. మంగళవారం కుందన్ వాన్ పల్లి, గండిపల్లి, అంబ నాయక్ తండా, పంచారయితండాల్లో పర్యటించిన మండల బృందం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలన పూర్తిగా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని, విపరీతంగా నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపుతుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రజలు, ఉద్యోగులు రోడ్లెక్కి ధర్నాలు చేసే పరిస్థితులు వచ్చాయని తెలియజేశారు. వారిచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ మే 15 హుస్నాబాద్ సీపీఐ భారీ బహిరంగ సభ నిర్వహిస్తుందని, ఈ బహిరంగ సభకు విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్దన్, బొజ్జపురి రాజు, భైరగొని సరోజన, నాయకులు గాంబిరపు మధు, బొల్లం రమేష్ లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు ముస్తాబైయిన హనుమాన్ దేవాలయం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో కృష్ణ శిలతో రూపుదిద్దుకున్న శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయం వర్ణ సహిత నవగ్రహాలు, కార్తవీర్యార్జునుడు, గణపతి, నాగ సుబ్రహ్మణ్యస్వామి, ప్రతిష్టా మహోత్సవానికి ఆలయాన్ని అలంకరించి, రంగు రంగుల విద్యుత్ దీపాలనులతో ముస్తాబు చేశారు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని జ్ఞానగుణ సాగర చారిట్రబుల్ ట్రస్టు సభ్యులు కోరారు.



వీవోఏలకు కనీస వేతనాలు చెల్లించాలి







నవ తెలంగాణ -గజ్వేల్

ఐకేపీ వీవోఏలకు కనీస వేతన అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలని ఐకేపీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కిష్టయ్య సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. మంగళవారం ఐకేపీ వీవోఏల సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఇందిరా క్రాంతి పథంలో పని చేస్తున్న వీవోఏలకు కేవలం రూ.3,900లతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వీఎల్ఆర్, అభయ హస్తం, డ్వాక్రా సంఘాలకు లోన్లు ఇప్పించడం... కట్టించడం, వడ్ల కొనుగోలు కంటి వెలుగు నర్సరీలు ప్రజల చేత మొక్కలు నాటించడం తదితర రకాలుగా ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు. వీవోఏల కుటుంబాలు మాత్రం పస్తులతో గడుస్తున్నాయన్నారు. పెరుగుతున్న గృహావసర ఖర్చులు విద్య వైద్యం రోజువారి అవసరాలు పెరిగిన వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలని, రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతినెలా జీతాలను వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం కోసం సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, మద్దతు తెలియజేయడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నిఖిత మౌనిక లత రాజు బిక్షపతి వెంకట చారి నర్సింలు యాదగిరి ఎల్ల స్వామి జ్యోతి ఇందిర ఉమారాణి స్వప్న అండాలు సౌకర్ అలీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ అంబేడ్కర్ భవన్ వద్ద వీవోఏల నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలకు అందిస్తు న్న రూ.3,900 వేతనం ఎంతమాత్రం సరిపోదన్నా రు. కేవలం రవాణా ఖర్చులకే తప్ప, పూట గడవని పరిస్థితి ఏర్పడిందన్నారు. వీవోఏలకు బీమా సౌక ర్యం కల్పించాలని, సెర్ఫ్ నుంచి ఐడీ కార్డులు అందించాలని, గ్రామ సంబంధం లేకుండా ప్రతీ నెల గౌరవ వేతనం రూ.26 వేలు అందించాలన్నారు. వీవోఏలకు మహిళా సంఘం ఒత్తిడి అధికంగా ఉన్నందున అభయహస్తం డబ్బులు చెల్లించాలన్నారు. వీవోఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీవోఏలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందన్నారు.20 సంవత్సరాలుగా మ హిళా సంఘాలు ఏర్పాటు, సంఘాల సభ్యుల పొదుపు చేయించడం, వారికి శ్రీనిధి, బ్యాంక్ నుంచి లోన్లు ఇప్పించడం ఇలా అనేక ప్రభుత్వ పథకాల ప్రచార తదితర కార్యక్రమాల్లో భాగ స్వాములు అవడం వంటి పనులు చేస్తున్న వీవో ఏల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగ దన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవ్ పూర్ మండలవ్యాప్తంగా ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏపీఎం అనంద్ కు వినతిపత్రం అందించినట్లు వీవోఏల జగదేవ్ పూర్ మండల అధ్యక్షులు నర్ర కనకయ్య తెలిపారు. ఐకెపిలో విధులు నిర్వహిస్తున్న వివోఏ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగదేవ్ పూర్ మండల ఐకేపీ కార్యాలయం ముందు బుదవారం నుండి వివోఏల సమ్మె నిర్వహింస్తామన్నరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు అనేక సేవలు అందిస్తున్నారని, వివోఏల సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయంమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. వేతనాన్ని వ్యక్తిగత ఖాతాలోనే జమ చేయాలని, వివోఏలకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని, సాధారణ బీమా, ప్రమాద బీమా వర్తింపచేయాలని అన్నారు. ఆరోగ్య భీమాను కల్పించి హెల్త్ కార్డులను జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏ లు శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, శివ దాస్ ,సుదర్శన్, రమేష్, సంతోష్ ,నర్సింలు, శంకర్, కనకయ్య ,వినోద ,సరళ, జహీదా, సరిత, హరిత, లావణ్య ,వసంత, అనూష, మాధవి ,వెంకటమ్మ రేణుక, విజయ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ సర్కార్

నవ తెలంగాణ- గజ్వేల్

నిరుద్యోగ మార్చ్ విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఉద్యోగ మార్చి పోస్టర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ సంగారెడ్డి లో ఈనెల 11వ తేదీన నిరుద్యోగ మార్చ్ కు గజ్వేల్ నియోజకవర్గం నుంచి వేలాదిగా యువత కదిలి రావాలని,నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా బిజెపి పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ యువతకు అన్యాయం చేస్తుందని తెలంగాణ వస్తె బతుకులు బాగు పడతాయని వేల మంది యువకుల బలిదానం తో ఏర్పాటైన తెలంగాణ లో యువతకు తీవ్ర అన్యాయం



జరుగుతుందని బిజెపి పార్టీ యువతకు అండగా ఉంటుందని నిరుద్యోగ మార్చ్ ద్వారా సీఎం కెసిఆర్ కు కనువిప్పు కలగాలని పెద్ద ఎత్తున యువత బిజెపి నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా తయారైందని, ప్రభుత్వం నిరుద్యోగులతో జీవితాలతో చెలగాటమారుతుంది ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు. అబద్ధాలతో ఉమ్మడి జిల్లా మెదక్ ప్రజానీకాన్ని మోసం చేసిన కేసీఆర్ ను గద్దె దించేదాకా నిద్రపోయేది లేదని స్పష్టంచేశారు. జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, మెదక్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి, నందన్ గౌడ్, గురువా రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, నాలాగామ శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి కూడిక్యల రాములు, బిజెపి కో కన్వీనర్లు సురేష్, మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి మండలాల అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, శశిధర్ రెడ్డి, కొందడం శ్రీనివాస్ రెడ్డి, పల్లె రమేష్ యాదవ్, శ్రీరామ్ శ్రీకాంత్, రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శులు పెండ్యాల శ్రీనివాస్, వెంకట్ గౌడ్, రమేష్, బిజెపి నాయకులు నత్తి శివకుమార్, మన్నే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ ములుగు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ములుగు, కొట్యాల్, క్షీరసాగర్, తునికి బొల్లారం, నర్సాపూర్, సింగన్నగూడ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ జహంగీర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్ గౌడ్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు ఆరిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జుబేర్ పాషా, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సలీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, అంజన్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గణేష్ గుప్తా, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న గారి దేవేందర్ రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్ రెడ్డి, ఏడీఏ అనిల్ కుమార్, ఏవో ప్రగతి, పీఏసీఎస్ సీఈవో రమేష్ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు బొల్లెపల్లి బాలేష్, కాయిత యాదమ్మ నర్సింగరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు

నవతెలంగాణ-చిన్నకోడూరు

రైతులు పండించిన వరి పంట చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చిన్నకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండం వనిత అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో పిఎసిఎస్ గంగాపుర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండం వనిత రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందం లతో కలిసి ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు ధాన్యం అరబెట్టుకొని తీసుకొని రావాలని, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను వెంట తీసుకొని రావాలని అన్నారు. ధాన్యం ఏ గ్రేడు రూ.2060 బి గ్రేడ్ రూ.2040 ల మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు తెలిపారు. దాన్యం అమ్మిన మూడు రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ మార్కెట్ యార్డులలోనే రైతులు ధాన్యం విక్రయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మేడికాయల వెంకటేశం, సర్పంచ్ రాజబోయిన స్వర్ణలత శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి సరితా పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థికి ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని సత్యగామ సర్పంచ్ వెంకన్న కుమారుడు టి.అభిషేక్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 467/470 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించాడు. దీంతో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం అభిషేక్‌ను శాలువా కప్పి సన్మానించడంతో పాటు.. స్వీట్ తినిపించి అభినందించారు. ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి వార్షికోత్సవంలో బాబు మోహన్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జోగిపేట

భవాని సమేత రంగనాథ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో మాజీ మంత్రి బాబు మోహన్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఆలయానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి శంనాథ్ శర్మ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనను శాలువాతో సత్కరించారు. ఈనెల 8 నుంచి 13 వరకు ఆలయంలో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేటకు చెందిన కాజా పాషా కుటుంబానికి మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన రఘు, గణేష్, నవీన్ బృందం పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పట్నం మాణిక్యం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్‌పి జిల్లా అధ్యక్షులు, మరియు వైద్యం పవన్ కుమార్,సున్నం రాము తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం

నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ నియోజకవర్గంలోని జోగిపేటలో మల్లికార్జున ఆలయ నిర్మాణానికి పియస్ఆర్ ఫౌండేషన్ తరపున రూ.50వేల విరాళం అందించినట్టు పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పైతర సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మునిపల్లి జడ్పిటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయికుమార్‌తో కలిసి ఇందుకు సంబంధించిన చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో జోగిపేట పురపాలక సంఘం చైర్మన్ గూడెం మల్లయ్య, సభ్యులు భూమయ్య, మల్లేశం, శివశంకర్, జోగినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఉజ్వల ప్రభంజనం

నవతెలంగాణ-సదాశివపేట

పట్టణ పరిధిలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ర్యాంకుల సునామి సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సిహెచ్ పావని 984 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంక్, బీపీసీలో 938 మార్కులతో సర్దార్ అంజుమ్ టౌన్ ఫస్ట్ ర్యాంక్, జూనియర్ ఇంటర్లో ఎంపీసీ గ్రూప్ 462 పార్కులతో స్టేట్ సిక్స్ ర్యాంక్, టౌన్ ఫస్ట్ ర్యాంకు ను మున్నూరు వైష్ణవి సాధించిందన్నారు. సీఈసీ గ్రూపులో సుమయ్య బేగం 467మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. కాగా వారిని కళాశాల అధ్యాపక బృందం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోలా వెంకటేశం, వైస్ ప్రిన్సిపాల్ రఘు వర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు అమరేందర్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హద్నూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్

పేదల ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు ప్రోగ్రాంను తీసుకువచ్చిందని హద్నూర్ సర్పంచ్ మాతంశెట్టి వీరమని రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం హద్నూర్‌లో కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. ఉచితంగా కండ్లద్దాలను కూడా ఇస్తారన్నారు. కాబట్టి 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. డాక్టర్ సుపేన్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు సంగారెడ్డి , బక్కారెడ్డి , గుండన్న, సామేల్, వైద్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల ఆటాపాటలతో అవగాహన

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం గ్రామంలో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగిస్తూ కళాకారుల బృందం పాటలతో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం పొగాకు, గుట్కా, పాను మసాలా వాడకం వలన వచ్చే రోగాలను గూర్చి పాటలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నుముక లాంటివారని.. అలాంటి వారు చెడు అలవాట్లకు బానిసలై తమ కుటుంబాలను బాధపచ్చ కూడదన్నారు.

ధరణి ఆన్‌లైన్‌లో మమ్మదాపూర్ రైతుల పేర్లు నమోదు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణి ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేసి నూతన పాస్ పుస్తకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఏవోకి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ... కొండాపూర్ మండలం మమ్మదాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 22లో 188 మందికి 32 ఎకరాల భూమికి గతంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా పట్టాలు, పాసుబుక్కులు ఇచ్చారన్నారు. రైతులు కాస్తులో ఉండి పంటలు పండించుకుంటున్నప్పటికీ.. ధరణిలో వారి పేర్లు తొలగించారన్నారు. 12 ఏండ్ల నుండి రైతులు భూములను దున్నుకొని పంటలు పండిస్తున్నారని.. ధరణిలో పేర్లు లేక పోవడంతో వారికి రైతు బంధు, రైతుబీమా, ఇతర ప్రభుత్వ సబ్సిడీలు వస్తలేవన్నారు. కబ్జాల ఉన్న వారి భూములను అధికారులు పరిశీలించి వెంటనే ఆన్లైన్లో , ధరణిలో రైతుల పేర్లు నమోదు చేసి, కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులకు మద్దతుగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.యాదవ రెడ్డి, మండల కార్యదర్శి కే.రాజయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొంటుంది



నవతెలంగాణ-కల్హేర్

రైతులెవరూ అధైర్యపడొద్దని.. చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సిర్గాపూర్ ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, జడ్పిటిసి రాఘవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో మంగళవారం యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు కృషిచేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, పార్టీ మండలాధ్యక్షులు సంజీవన్‌రావు పాటిల్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా సక్సెస్



నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో 66 మంది యువకులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ తెలిపారు. ఒక కంపెనీలో 15 మంది, మరో కంపెనీలో 18 మంది మొత్తంగా 33 మంది ఎంపికయ్యారు. వీరిలో డిగ్రీ పూర్తయిన అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ మెడికల్ టెస్ట్ తర్వాత ఇవ్వడం జరుగుతుంది. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ పూర్తి అయిన తదుపరి అపాయింట్మెంట్ ఆర్డర్ అందచేస్తామని హెచ్ఆర్ లు రాజశేఖర్, రాఘవేంద్ర లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణ పరిసర ప్రాంత అభ్యర్థులకు ఈ జాబ్‌మేళా ఎంతో ఉపయోగపడిందన్నారు. ఎంపికైన 33 మంది అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. టాస్క్ అధికారి లక్ష్మణ్, కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ నర్సింలు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జేపీఎస్‌ల దీక్షకు మొగుడంపల్లి ఎంపీపీ మద్దతు



నవతెలంగాణ-జహీరాబాద్

పంచాయతీ కార్యదర్శుల 12వ రోజు సమ్మెకు మొగుడంపల్లి ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఎద్దేవా చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని.. వారి పోరాటానికి తమ సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యదర్శుల దీక్షా శిబిరానికి ఎస్సీ సెల్ నాయకులు ప్రముఖ న్యాయవాది గోపాల్ మద్దతు ప్రకటించి.. తనవంతు సహకారంగా 5000 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్, కోఆప్షన్ సభ్యులు అర్షద్ పటేల్, సీనియర్ నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు.

జహీరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ పరిధితోపాటు జనాభా పెరిగినందున ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో చుట్టూ పక్కల గ్రామాలు విలీనం కావడం, పురపాలక సంఘం పరిధి పెరిగిందన్నారు. దీంతో జనాభా పెరిగి వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందన్నారు. పట్టణంలో రోడ్లు సక్రమంగా లేవని.. రోడ్లన్నీ ఇరుకుగా ఉన్నాయన్నారు. ఒక్కోసారి జనాల రద్దీతో ప్రజలు కనీసం రోడ్డు దాటలేని పరిస్థితి ఉన్నదన్నారు. జహీరాబాద్ పట్టణం నియోజకవర్గ కేంద్రం,ప్రధాన పట్టణం, ప్రక్కనే కర్ణాటక రాష్ట్రం ఉండటం పెద్ద వ్యాపార కేంద్రం, ఈ ఏరియాలోనే పెద్ద పట్టణం, రెవెన్యూ డివిజన్ కావడంతో ఆర్‌డీఓ కార్యాలయ పని నిమిత్తం, డి.ఎస్.పి పోలీస్ అధికారి అవసరం నిమిత్తం, ఇలా ప్రజలు వారి ప్రతి అవసరానికి నిత్యం వందల సంఖ్యలో పట్టణానికి వస్తుంటారన్నారు. పండగలు, పెండ్లిళ్ళు, ఉత్సవాల, సమయాల్లో అయితే ఈ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ విధంగా పట్టణంలో రద్దీ పెరగడంతో నిత్యం ప్రజలు, వాహన చోదకులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేయలేక పోతున్నారన్నారు. కాబట్టి ఈ ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రత్యేక విభాగం అవసరమని.. పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇదివరకే ఎన్నో సార్లు కోరినట్టు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రజల మేలుకోరి వెంటనే పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నాయి నర్సింహారెడ్డి, సబిత ఇంద్రారెడ్డిలు హోం మంత్రిగా ఉన్నప్పుడు జహీరాబాద్ కు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామని ప్రకటించినా.. నేటికీ మంజూరు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ న్యాయ కళాశాలలో లా సబ్జెక్టు బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు న్యాయ కళాశాల ప్రిన్సిపల్ కె. క్రిష్ణా నాయక్ మంగళవారం ఓ ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ శాస్త్రంలో పీజీ, సెట్/ నెట్ మరియు పిహెచ్డి విద్యార్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు గూగుల్ ఫారంలో దరఖాస్తును నింపి.. రూ.300 డిమాండ్ డ్రాఫ్ట్‌ను జత చేసి రెజ్యూమ్‌ను ఈనెల 16 లోగా సెక్రెటరీ, టిటి డబ్ల్యూఆర్ఈఐ ఎస్ గురుకులం, డిఎస్ఎస్ భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్-500034 చిరునామాకు పంపాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం www.ttwrdcs.ac.in వెబ్సైట్‌ను చూడాలని ఆయన సూచించారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ యూనియన్ డైరీ బహుకరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్

పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సంతోష్ కుమార్.. నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రహీమ్, ప్రధాన కార్యదర్శి వై.పండరీలకు సంఘం డైరీ బహూకరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు నారాయణ్, రాములు, సిద్దు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షల్లో 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది విద్యార్థులు పాసయ్యారు. 28 శాతం విద్యార్థులు పాస్ అయినట్టు కళాశాల ప్రిన్సిపల్ రజిత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 51 శాతం విద్యార్థులు పాస్ అయినట్టు ఆమె తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ లో శివకుమార్ అనే విద్యార్థి 884 మార్కులు, బైపీసీలో మానస 800 మార్కులు, వైష్ణవి ఎంపీసీలో 738 మార్కులు సాధించినట్టు ఆమె తెలిపారు. జూనియర్ బాలికల కళాశాలలో మొదటి సంవత్సరంలో 49 మందికి గాను 8 మంది పాసవగా 16శాతం రిజల్ట్ వచ్చినట్టు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశం తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 34 మంది గాను 14 మంది పాసవ్వగా 41 శాతం వచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 69 మందిగాను 42 మంది పాసవ్వగా 61 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70కి 53 మంది పాసవగా 76శాతం ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపల్ రత్నరాజు తెలిపారు.

భవిత విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-సదాశివపేట

మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా, పట్టణ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బాలరాజ్ విద్యార్థులను అభినందించారు. కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, మల్లేశం, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ తలపెట్టే నిరుద్యోగ మార్చ్ పోస్టర్‌ను మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. రేపు(గురువారం) రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వస్తున్నారని నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర రావు దేశ్పాండేలు కోరారు.